

RNI NO. TELTEL/2014/61071

జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :203 | శనివారం నవంబర్ 21, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8 | వెల-5

యువత భవిష్యత్తుకు

చుక్కా రామయ్య బంగారు బాటలు: సీఎం రేవంత్



454 చెట్ల నరికివేత...

వ్యాపారికి రూ.5 కోట్ల జరిమానా



సిద్దిపేటలో పోటీ చేయండి..

తేల్చుకుందాం:

- సిద్దిపేటలో రేవంత్‌కు హరీశ్‌రావు సవాల్.
- తనపై పోటీ చేయాలని సీఎం రేవంత్‌కు ఆహ్వానం.
- సభలో రేవంత్ తీవ్ర నిరాశలో కనిపించారని విమర్శ.
- కేసీఆర్, కేటీఆర్ పేర్లను పదేపదే ప్రస్తావించారని ఆరోపణ.



అండాల అక్రమ సేకరణ కేసు..

ఇద్దరు నిందితులను కస్టడీకి కోరుతూ పిటిషన్

- ఇద్దరు నిందితులకు 5 రోజుల కస్టడీ కోరిన పోలీసులు.
- సద్గురు హెల్త్‌కేర్ సిబ్బందిపై విచారణ.
- 5 ఏఆర్‌టీ సెంటర్లు నిర్వహిస్తున్నట్లు గుర్తింపు.
- కీలక రికార్డులు స్వాధీనం చేసుకున్న పోలీసులు.

2లో



హైదరాబాద్: అండాల అక్రమ సేకరణ కేసులో దర్యాప్తును పోలీసులు ముమ్మరం చేశారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను ఐదు రోజుల పోలీసు కస్టడీకి కోరుతూ మలక్‌పేట పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు.

రైల్వే కోడూరు ఘటనను తీవ్రంగా పరిగణించిన మంత్రి లోకేశ్



విద్యార్థినులు పాఠశాలకు వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి రావడం దారుణమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.

స్టాక్ మార్కెట్‌లోకి ఏపీఎండీసీ..

ఐపీవో ప్రక్రియకు సీఎం చంద్రబాబు ఆదేశం

- ఏపీఎండీసీని అత్యున్నత స్థాయి మైనింగ్ సంస్థగా తీర్చిదిద్దాలి.
- స్టాక్ మార్కెట్‌లో లిస్టింగ్‌కు సీఎం ఆమోదం.
- వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి ఐపీవో లక్ష్యం.
- ఖనిజ అన్వేషణకు ఐదేళ్ల కార్యాచరణ ప్రణాళిక.



రాజీనామా యోచనలో ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి?



రాజీనామా ఆలోచనలో జమ్మలమడుగు ఎమ్మెల్యే. కడప జడ్పీ ఛైర్మన్ పదవి దక్కక అసంతృప్తి.

విజయవాడ: వైఎస్ఆర్ కడప జిల్లా జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి తన పదవికి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. సోదరుడి కుమారుడికి కడప జడ్పీ ఛైర్మన్ పదవి ఇవ్వలేదని మనస్తాపం చెందినట్లు సమాచారం. బుజ్జగించేందుకు భాజపా నేతలు పలుమార్లు ఆదినారాయణరెడ్డితో సంప్రదింపులు జరిపారు. మరోవైపు ఆయనతో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ భేటీ అయ్యారు. విజయవాడలోని మినర్వా హోటల్‌లో ఆదినారాయణరెడ్డిని కలిశారు.

శబరిమలకు వెళ్తున్నారా?..

కేరళ పోలీసుల కీలక సూచనలు ఇవే!



అమరావతి: శబరిమల (ఝుఎఖతీఅఎఖశ్రీఖ) యాత్రికులకు కేరళ పోలీసులు కీలక ఆదేశాలు జారీ చేశారు. మండల-మకరవిళక్కు యాత్ర దృష్ట్యా శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి వచ్చే భక్తుల రద్దీని నియంత్రించడానికి, ఎలాంటి తొక్కిసలాటలకు తావులేకుండా దర్శనం కల్పించడానికి కేరళ పోలీసులు కొన్ని సూచనలు చేస్తూ వాటిని ఏపీ డీజీపీ కార్యాలయానికి పంపించారు.

ఉన్నత పదవుల్లో ఉన్నవారు హుందాగా మాట్లాడాలి: కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



'ఉగ్రవాదం, చర్చలు కలిసి కొనసాగలేవు' అన్నారు కదా..

మరి ఇదేంటి?



RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శనివారం నవంబర్ 21, 2026

సంపాదకీయం

'సర్' రద్దు ఒక్కటే పరిష్కారం

జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, 13.37 కోట్ల పౌరుల ఓట్లను తొలగించిన 'ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ' (సర్)ను రద్దు చేయాలని, 2023 డిసెంబర్‌లో చేసిన 'ఎన్నికల కమిషనర్ల ఎంపిక, సర్వీసు నిబంధనల చట్టం'ను ప్రజాస్వామ్యీకరించాలని ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉద్యమాలు జరుగుతున్నాయి. కాక్రోచ్ జనతా పార్టీ అక్టోబర్ 2న ముంబయిలో పెద్ద ర్యాలీ నిర్వహించింది. అదే రోజు వామపక్ష, ప్రజాతంత్ర విద్యార్థి, యువజన సంఘాలు ఢిల్లీలో గొప్ప నిరసన ప్రదర్శన చేశాయి. ఆ ప్రదర్శనల్లో పాల్గొన్నవారు తీవ్రమైన నిర్బంధాలను ఎదుర్కొన్నారు. ఇండియా కూటమి ప్రదర్శనలను అడ్డుకోవడానికి కేంద్ర ప్రభుత్వం శతవిధాలా యత్నించింది. వివిధ రాష్ట్రాల్లో, వివిధ స్థాయిల్లో నిరసన ప్రదర్శనలు జరిగాయి, జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఈ విషయాలపై తగినంత స్పందన కనిపించడం లేదు.

బిహార్ ఎన్నికలకు ముందు ఆ రాష్ట్రంలో 'సర్'ను భారత ఎన్నికల సంఘం తీసుకువచ్చింది. తరువాత బెంగాల్‌కు, తదుపరి మొత్తం అన్ని రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు విస్తరించింది. ఈ సర్ ప్రక్రియలో భాగంగా మన రాష్ట్రంలో లక్షల సంఖ్యలో, దేశవ్యాప్తంగా కోట్ల సంఖ్యలో అసంబద్ధ కారణాలతో పౌరుల ఓట్లను తొలగించారు. అయితే, ఇద్దరు ఎన్నికల కమిషనర్లు పది నెలల కాలంలో 14 అభ్యంతరాలను లేవనెత్తిన విషయం ఇండియన్ ఎక్స్‌ప్రెస్ బయటపెట్టిన తరువాత ఈ ప్రక్రియ ఎంత అస్తవ్యస్తంగా సాగిందో అందరికీ తెలిసివచ్చింది. ఇద్దరు తోటి కమిషనర్లు అభ్యంతరాలు లేవనెత్తినా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ అధికారుల సహకారంతో ఈ ప్రక్రియను తన పద్ధతిలోనే కొనసాగించారు. కేంద్ర ప్రభుత్వ పెద్దల సహకారం లేకుండా ఇదంతా జరగడం సాధ్యం కాదని ఎవరైనా గ్రహిస్తారు.

బిహార్‌లో సర్ ప్రారంభించినప్పుడే, దానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యాలు వచ్చాయి. చివరకు సుప్రీంకోర్టు బిహార్‌లో 'సర్'పై వ్యాజ్యాన్ని కొట్టివేయడమేగాక, ఎన్నికల కమిషన్ కచ్చితమైన ఓటరు జాబితాలను తయారుచేస్తున్నదని కితాబు ఇచ్చింది. దీంతో ఈ ప్రక్రియ హిమాచల్‌ప్రదేశ్, జమ్ము అండ్ కశ్మీర్, లడఖ్ తప్ప దేశమంతా దాదాపు పూర్తయింది. 13.37 కోట్ల ఓట్లు తొలగించారు. ఇప్పుడు సర్‌లో అవకతవకలు బయటపడడంతో, దీనిని అనుమతించినందుకు సుప్రీంకోర్టు తీవ్రమైన ప్రశ్నలు ఎదుర్కొంటున్నది.

ఇదిలా ఉండగా, అధికారవర్గాల ప్రయత్నాలు మరొక రకంగా ఉన్నాయి. సర్‌లో ఓట్లు పోయిన అర్హులైన వారందరినీ తిరిగి ఓటర్లుగా గుర్తిస్తామనీ, వారందరూ ఫారం 6 పెట్టుకోవచ్చని జ్ఞానేశ్ కుమార్ చెబుతున్నారు. ఈ విధంగా సర్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమాలను నీరుగార్చవచ్చని చూస్తున్నారు. కానీ ఫారం 6 ఓట్లు పోయిన వారికి పనికిరాదు. సెప్టెంబర్ 2016లో, ఇంకా ప్రధానంగా ఆగస్టు 2022లో 'రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలెక్టర్స్ రూల్స్'కు మోదీ ప్రభుత్వం చేసిన సవరణల ఫలితంగా ఫారం 6లో మౌలికమైన తేడా వచ్చింది. మారిన ప్రస్తుత రూపంలో ఫారం 6ను ఉపయోగించి గానీ లేదా మరొక రూపంలో గానీ ఓటు కోల్పోయిన వారికి తిరిగి ఓటు కల్పించడం సాధ్యం కాదు. సర్ రద్దైతే ఓట్లు పోవడమే ఉండదు. అదే సమగ్రమైన పరిష్కారం. ఆపైన ఓటు పోయినవారు తిరిగి ఓటరు జాబితాలో చేరే అవకాశాలను పునరుద్ధరిస్తూ ఫారం 6లో అందుకు అవసరమైన మార్పులను చేయాలి.

ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 45 లక్షల మంది ఓట్లను గైర్హాజరు, శాశ్వతంగా చిరునామా మారినవారు, డూప్లికేట్, చనిపోయినవారు అనే పేరు మీద వారికి లేదా వారి బంధువులకు ఎటువంటి నోటీసులూ ఇవ్వకుండానే తొలగించారు. ఆ ఓట్లు లేకుండానే ముసాయిదా ఓటరు జాబితా ప్రకటించారు. తొలగించిన వారి పేర్లను పంచాయతీ కార్యాలయాల్లో వేలాడదీశారు. అవి గాలికి కొట్టుకుపోయాయి. ప్రధానంగా వలస కార్మికుల ఓట్లు తొలగించారు. ఆ విషయం ఇప్పటికీ వారికి తెలియదు. క్షేత్రస్థాయి పరిశీలనలో బతికున్నవారిని చనిపోయినట్లు నమోదు చేసిన సందర్భాలు ఉన్నాయి. డూప్లికేట్ కాకపోయినా డూప్లికేట్ అని నమోదుచేసి ఓటు తొలగించారు. ఇక, వలస కార్మికులు బతుకుతెరువు కోసం పట్టణాలకు, ఇతర ప్రాంతాలకు వెళ్తారు. వారు శాశ్వతంగా చిరునామా మార్చుకోరు. వారి శాశ్వత చిరునామా వారి ఊరే. అక్కడ వారికి ఇల్లు, పొలం కూడా ఉండవచ్చు. లేదా వారి ఓట్లు తమ బంధువుల ఇంటి అడ్రసులో రాయించుకుంటారు. అటువంటి వలస కార్మికులను శాశ్వతంగా చిరునామా మారినవారిగా నమోదుచేసి, వారి ఓట్లను తొలగించి ఎన్నికల అధికారులు పని ముగించుకున్నారు. ముసాయిదా జాబితాకు ముందే తొలగించిన 45 లక్షల ఓట్లలో అత్యధిక ఓట్లు వలస కార్మికులవే.

2026 మే 25 నాటికి మన రాష్ట్రంలో ఓటర్ల సంఖ్య సుమారు 4.16 కోట్లు. సర్ ప్రక్రియలో భాగంగా సుమారు 44.89 లక్షల మంది ఓటర్లను తొలగించి 3.71 కోట్ల ఓటర్లతో జూలై 31న ముసాయిదా జాబితా ప్రకటించారు. ఈ జాబితాలో ఓటు ఉన్నంత మాత్రాన ఓటు ఖరారు అయినట్లు కాదు. ఈ 3.71 కోట్లలో కూడా 44.28 లక్షల మందికి తమ ఓటును రుజువు చేసుకోమని నోటీసులు ఇచ్చారు. జూలై 31న ప్రారంభమైన ఈ ప్రక్రియ నవంబర్ 20కి పూర్తవుతుంది. వీరిలో సుమారు 1 లక్షా 69 వేల మందిని ఇప్పటికే అనర్హులుగా ప్రకటించారు. ఈ సంఖ్య రెండు లక్షల వరకు పెరిగే అవకాశం ఉంది. ఇవిగాక వివిధ పార్టీల కార్యకర్తలు ఇతర పార్టీల అభిమానుల ఓట్లు తొలగించడానికి ఫారం--7 పెడుతున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం తన కంప్యూటర్ వ్యవస్థలోనే ఫారం--7 దరఖాస్తులు సృష్టించి, వాటి ఆధారంగా ఓట్లు తొలగిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ ప్రక్రియ ఆంధ్రప్రదేశ్‌లో ఎంత ప్రభావం చూపిస్తుందో తెలియదు. ప్రత్యామ్నాయ పద్ధతిలో గణిస్తే, మన రాష్ట్రంలో వయోజనుల జనాభా జూలై 1, 2026 నాటికి 4 కోట్ల 20 లక్షలని అంచనా. సర్ ప్రక్రియ తరువాత తుది ఓటర్ల జాబితాలో 3 కోట్ల 70 లక్షల మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉండరని తెలుస్తోంది. అంటే, మిగిలిన సుమారు 50 లక్షల మంది ఓట్లు వారికి తెలియకుండా తొలగిస్తున్నారు. ఈ క్రమం కొనసాగితే ప్రజాస్వామ్యం మనుగడే ప్రశ్నార్థకమవుతుంది. మన రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలు కూడా కేంద్రాన్ని నిలదీయాలి.

సామర్థ్యం 36.. ప్రయాణికులు 100!

ఏసీ బస్సు వద్ద మహిళా ప్రయాణికుల రద్దీ



ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి-విశాఖపట్నం మధ్య 440వై ఏసీ బస్సు సర్వీసు సేవలు గురువారం లాంఛనంగా ప్రారంభమయ్యాయి. ఎలమంచిలి నుంచి అచ్యుతాపురం పరవాడ మీదుగా పది బస్సులు నడిపారు. ఎన్నికల కోడ్ కారణంగా నిరాడంబరంగా ఆర్టీసీ అధికారులు వీటిని ప్రారంభించారు. గాజువాక డిపో ప్రతి 20 నిమిషాలకు ఒక సర్వీసు నడుపుతోంది. బస్సు సర్వీసులు ప్రారంభమైన తొలిరోజే ప్రయాణికులు ఎగబడ్డారు. దీంతో కిక్కిరిసిపోయాయి. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారైన ఈ విద్యుత్తు బస్సుల్లో 36 మంది ప్రయాణికులు మాత్రమే సరిపోతారు. అయితే ఒక్కో ట్రిప్పులో 100 మంది వరకు ప్రయాణిస్తున్నారు. సీట్ల మధ్య ఉన్న విశాలమైన ప్రదేశంలో నిలబడుతున్నారు. ఫలితంగా బరువు పెరిగి ఈ బస్సులు అనుకున్నంత వేగంగా ప్రయాణించలేకపోతున్నాయి. మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఎక్కువ మంది వీటినే ఎంచుకుంటున్నారు. విద్యార్థులూ వీటిలోనే వెళ్లడానికి ఆసక్తి చూపుతున్నారు.

ఎలమంచిలి నుంచి విశాఖకు ఛార్జీ ఒకరికి రూ.వంద మాత్రమే కావడంతో వీటికి బాగా డిమాండ్ పెరిగింది. ఆర్డినరీ బస్సుల మాదిరిగానే అన్ని స్టేజిల్లో ఆపుతున్నారు. గురువారం సాయంత్రం ఎలమంచిలి నుంచి విశాఖవైపు నడిపిన సర్వీసుల్లో వందమందికి పైగానే ప్రయాణించారని ఓ కండక్టర్ చెప్పారు. బరువు ఎక్కువవుతున్న కొద్దీ ఇవి త్వరగా పాడైపోతాయని సిబ్బంది చెబుతున్నారు.

శబరిమలకు వెళ్తున్నారా?.. కేరళ పోలీసుల కీలక సూచనలు ఇవే!

మొదటిపేజీ తరువాయి

అయ్యప్ప స్వామి దర్శనానికి వచ్చే ప్రతి భక్తుడు ఆన్‌లైన్ వర్చువల్ క్యూ బుకింగ్ చేసుకోవడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. రోజుకు గరిష్ఠంగా 80 వేల మంది భక్తులను మాత్రమే అనుమతిస్తామని, యాత్రికులంతా తమ మార్గదర్శకాలను విధిగా పాటించాలని తెలిపారు.

ముందస్తుగా ఆన్‌లైన్‌లో వర్చువల్ క్యూ బుకింగ్..

శబరిమల దర్శనానికి వచ్చే అయ్యప్ప భక్తులందరూ ముందస్తుగా ఆన్‌లైన్‌లో వర్చువల్ క్యూ బుకింగ్ పూర్తి చేసుకోవాలన్నారు. గతంలో పంబ వద్ద ఉన్న రియల్-టైమ్ స్పాట్ బుకింగ్ కౌంటర్లను ప్రస్తుతం నీలక్కల్‌కు మార్చామన్నారు. స్పాట్ బుకింగ్ అవసరమైన భక్తులు ముందుగా నీలక్కల్ చేరుకుని, ప్రక్రియ పూర్తి చేసుకున్న తర్వాతే పంబకు వెళ్లాలన్నారు. నీలక్కల్‌లో రోజుకు గరిష్ఠంగా 10 వేల మందికి మాత్రమే స్పాట్ బుకింగ్ సదుపాయం ఉంటుందని పేర్కొన్నారు. ఎరుమేలి-పంబ, వండిపెరియార్ సత్రం-పుల్లుమేడు అటవీ మార్గాల ద్వారా కాలినడకన వచ్చే భక్తుల వద్ద కూడా చెల్లుబాటు అయ్యే ఆన్‌లైన్ లేదా స్పాట్ బుకింగ్ రశీదు ఉండాలని తెలిపారు. ఈ మార్గాల్లో రోజుకు గరిష్ఠంగా 2 వేల మందికి స్పాట్ బుకింగ్ ఏర్పాట్లు చేశామన్నారు.

పంబ వద్ద పార్కింగ్ నిషేధం..

పంబ వద్ద పార్కింగ్ సదుపాయాలు పరిమితంగా ఉన్నందున, ప్రైవేట్ వాహనాల్లో వచ్చే భక్తులు తమ వాహనాలను నీలక్కల్ బేస్ క్యాంప్‌లో పార్క్ చేయాలని, అక్కడి నుంచి కేరళ ఆర్టీసీ చైన్ సర్వీస్ బస్సుల ద్వారా పంబకు చేరుకోవాలన్నారు. కేరళ హైకోర్టు ఆదేశాల మేరకు నీలక్కల్ నుంచి పంబ వరకు రహదారికి ఇరువైపులా వాహనాలను పార్క్ చేయడం పూర్తిగా నిషేధమని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 14 మంది ప్రయాణికుల సామర్థ్యం వరకు ఉన్న వాహనాలు.. భక్తులను పంబ వద్ద దించి, తిరిగి పార్కింగ్ కోసం నీలక్కల్‌కు వచ్చేయాలని... 14 సీట్ల కంటే ఎక్కువ సామర్థ్యం ఉన్న ప్రైవేట్ బస్సులు, ఇతర భారీ వాహనాలను పంబ వరకు అనుమతించేది లేదన్నారు. భక్తులు తమ దుస్తులను పంపా నదిలో వదిలివేయడం పూర్తిగా నిషేధమని... పంపా నది పరిశుభ్రతను కాపాడటానికి, పరిసరాల పర్యావరణ పరిరక్షణకు యాత్రికులందరూ పూర్తి సహకారం అందించాలని కోరారు.

అండాల అక్రమ సేకరణ కేసు..

మొదటిపేజీ తరువాయి

సద్గురు హెల్త్ కేర్ బ్రాంచ్ ఇన్‌ఛార్జ్ ఆనంద్ రాజు, అడ్మిన్ సుభానీ షేక్‌లను కస్టడీకి ఇవ్వాలని కోరారు.నిందితులను కస్టడీలోకి తీసుకుని మరింత లోతుగా విచారించాల్సి ఉందని కోర్టుకు తెలిపారు. 5 ఏఆర్‌టీ సెంటర్లు నిర్వహిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు.. ఇప్పటికే కీలక రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. అండాల అక్రమ సేకరణ కేసులో ప్రధాన నిందితులు అమిత్ శర్మ, నిఖిత్ పర్వీన్, దుర్గా ప్రసాద్‌పై మలక్‌పేట పోలీసులు మరో కేసు నమోదు. చంచల్‌గూడ జైలులో ఉన్న ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి విచారణకు హాజరుపరిచేందుకు అనుమతి కోరుతూ నాంపల్లి కోర్టులో పీటీ వారెంట్ దాఖలు చేశారు. 66 మంది మహిళల్లో 47 మంది నుంచి అండాలు సేకరించినట్లు గుర్తించారు. అక్రమంగా సేకరించిన అండాలను సంతానం లేని దంపతులకు ఒక్కో అండం రూ.3 లక్షల చొప్పున విక్రయించినట్లు దర్యాప్తులో తేలింది. సద్గురు హెల్త్ కేర్ డైరెక్టర్ గేదెల దుర్గారావు నేతృత్వంలో ఈ అక్రమ దందా సాగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

ఉన్నత పదవుల్లో ఉన్నవారు హుందాగా మాట్లాడాలి: కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి (ఖశీఎఘ్అతీవఎఎఎ =ఘుఎ +శీజుఘుశ్రీ =వఎఎఎ) మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఉన్నత పదవుల్లో ఉన్న ముఖ్యనేతలు హుందాగా మాట్లాడాలన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు.

"అధికారం ఉందన్న అహంకారంతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ప్రజలు హర్షించరనే విషయాన్ని గ్రహించాలి. అదృష్టం కొద్దీ దక్కిన అధికారంతో అవినీతికి పాల్పడి, ప్రజావసరాలను విస్మరించి దుర్మార్గపు పాలన సాగిస్తే తెలంగాణ ప్రజలు, చరిత్ర ఎన్నటికీ క్షమించదనే విషయాన్ని మరువరాదు. ఇచ్చిన హామీలను అమలు చేసేలా బుద్ధి, ఆత్మపరిశీలనా జ్ఞానాన్ని ముఖ్యనేతలకు ఇవ్వాలని అయ్యప్పస్వామిని వేడుకుంటున్నా" అని రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల కాంగ్రెస్ నేతలను ఉద్దేశించి ఆయన విమర్శలు చేసిన విషయం తెలిసిందే.

'ఉగ్రవాదం, చర్చలు కలిసి కొనసాగలేవు' అన్నారు కదా..

మొదటిపేజీ తరువాయి



దిల్లీ: పాకిస్థాన్ (ఝుఎఅఝుఅ) విషయంలో కేంద్ర ప్రభుత్వం ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని విపక్షాలు విమర్శలు ఎక్కుపెట్టాయి. భారత విదేశాంగ విధానం రాజీపడినట్లుగా కనిపిస్తోందని ఆరోపించాయి. దిల్లీ వేదికగా జరుగుతున్న షాంఘై కోపరేషన్ ఆర్గనైజేషన్ (ఝజూ) సమావేశాల్లో పాల్గొనేందుకు పాకిస్థాన్ పర్యావరణ మార్పుల శాఖ మంత్రి ముసాదిక్ మాలిక్ భారత్‌కు వచ్చారు. పాకిస్థాన్‌తో సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేసుకున్నట్లు భారత్ ప్రకటించిన తర్వాత మాలిక్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అలాంటి వ్యక్తి భారత్‌కు రావడంపై పలువురు నేతలు విమర్శలు గుప్పించారు. 'ఉగ్రవాదం, చర్చలు కలిసి కొనసాగలేవు' అని ఎప్పుడూ చెప్పే భాజపా.. రాజీపడిందని సమాజ్‌వాదీ పార్టీ నేత హసన్ చంద్ విమర్శించారు.

"ప్రధాని మోదీ, భాజపా నేతలు గందరగోళంలో ఉన్నారు. ఉగ్రవాదులకు ఆశ్రయమివ్వకపోతేనే పాకిస్థాన్‌తో చర్చలు జరుపుతామంటారు. ఆ దేశంతో క్రికెట్ ఆడమని చెబుతారు. ఇప్పుడు ఆ దేశ మంత్రి భారత్ పర్యటనకు వచ్చారు. మన విదేశాంగ విధానం ఎటు వెళ్తున్నట్లు" అని కాంగ్రెస్ నేత సురేంద్ర రాజ్‌పుత్ ప్రశ్నించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడికి లొంగిపోయి ప్రధాని మోదీ పని చేస్తున్నారని విమర్శించారు. సింధు జలాల ఒప్పందం రద్దు నేపథ్యంలో మాలిక్ చేసిన వ్యాఖ్యలు, అతడి భాష ఉగ్రవాదిని పోలి ఉన్నాయని కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ అన్నారు.

2023లో గోవాలో జరిగిన ఎస్‌సీవో సమావేశాలకు అప్పటి పాక్ విదేశాంగశాఖ మంత్రి బిలావల్ బుట్టో జర్దారీ హాజరయ్యారు. ఆ తర్వాత పాక్ నాయకుడు భారత్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. మరోవైపు తాను కేవలం ఎస్‌సీవో సమావేశాలకు మాత్రమే హాజరవుతున్నానని, ద్వైపాక్షిక చర్చలు ఉండవని ఇప్పటికే మాలిక్ వెల్లడించారు.

యువత భవిష్యత్తుకు చుక్కా రామయ్య బంగారు బాటలు: సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ప్రముఖ విద్యావేత్త, శాసనమండలి మాజీ సభ్యులు చుక్కా రామయ్య (ఐఐటీ రామయ్య) శత వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విద్యా బోధనలో తనదైన శైలితో యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేశారని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని, విద్యా రంగానికి మార్గదర్శకంగా నిలిచారన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో, ఆనందంగా గడపాలని సీఎం ఆకాంక్షించారు.

స్టాక్ మార్కెట్‌లోకి ఏపీఎండీసీ.. ఐపీవో ప్రక్రియకు సీఎం చంద్రబాబు ఆదేశం

మొదటిపేజీ తరువాయి

అమరావతి: రాష్ట్ర ఖనిజ సంపదను భవిష్యత్ తరాలకు విలువైన ఆస్తిగా మలచడమే లక్ష్యంగా ముందుకెళ్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబు (జష్ట్రుఅఎఝుఎబ) స్పష్టం చేశారు. ఏపీఎండీసీని ఎన్ఎండీసీ తరహాలో అత్యున్నత స్థాయి మైనింగ్ సంస్థగా తీర్చిదిద్దాలని దిశానిర్దేశం చేశారు. ఇందుకోసం అవసరమైతే ప్రైవేట్ ఏజెన్సీల సహకారం తీసుకోవాలని సూచించారు. ఖనిజ వనరులను కేవలం ఆదాయార్జనకు పరిమితం చేయకుండా.. వాటి విలువను పెంచి రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి వినియోగించాలని స్పష్టం చేశారు.

గనుల శాఖపై ముఖ్యమంత్రి.. అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో కొత్త ఖనిజ నిక్షేపాల గుర్తింపు, వాటి సమర్థ వినియోగం, ఆదాయార్జన అవకాశాలపై చర్చించారు. రాష్ట్రంలోని ఖనిజ వనరులు ఇక్కడే వినియోగంలోకి వచ్చేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఖనిజ అన్వేషణ, వేలం ప్రక్రియను వేగవంతం చేసేందుకు వచ్చే ఐదేళ్ల కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని ఆదేశించారు. ఏపీఎండీసీని స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ చేసేందుకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి ఐపీఓకు వెళ్లేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. సంస్థ ఈక్విటీ విలువ ఆధారంగా ఐపీఓ ప్రక్రియ చేపట్టాలని నిర్దేశించారు. ఈ మేరకు ప్రతిపాదనలను అధికారులు సమర్పించారు.

కీలక ఖనిజాల అన్వేషణ, నిర్వహణకు ప్రత్యేక సంస్థ ఏర్పాటు కానుంది. ఏపీ రేర్ ఎర్త్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటుకు సీఎం ఆమోదం తెలిపారు. రేర్ ఎర్త్ ఖనిజాల అన్వేషణతో పాటు.. వాటికి అదనపు విలువ కల్పించడంపై దృష్టి పెట్టాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఖనిజ నిక్షేపాల గుర్తింపునకు ఆధునిక పద్ధతులు వినియోగిస్తున్నారు. 74,860 చదరపు కిలోమీటర్ల పరిధిలో 582 మినరల్ పొటెన్షియల్ ఏరియాలను గుర్తించారు. వీటిని 209 క్లస్టర్లుగా విభజించినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. పెండింగ్‌లో ఉన్న క్వారీ లీజు దరఖాస్తులు, రెన్యువల్స్ పరిష్కారంపైనా సమీక్షలో చర్చించారు. 6,500 క్వారీ లీజు దరఖాస్తులు, 223 రెన్యువల్స్ పెండింగ్‌లో ఉన్నాయి. వీటి పరిష్కారానికి గడువు పొడిగించే ప్రతిపాదనలను అధికారులు సీఎం పరిశీలనకు తీసుకొచ్చారు. ఈ దరఖాస్తులు, రెన్యువల్స్ పరిష్కారమైతే ప్రభుత్వానికి సుమారు రూ.400 కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉంది.

రేవంత్.. సిద్దిపేటలో పోటీచేయండి.. తేల్చుకుందాం: హరీశ్‌రావు సవాల్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: సిద్దిపేటలో ఇందిరమ్మ జీవిత బీమాపై సభ పెట్టిన సీఎం రేవంత్‌రెడ్డి .. ఆ పథకం గురించి ఏమైనా మాట్లాడారా? అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. తనతో పాటు కేసీఆర్, కేటీఆర్ పేర్లను పదేపదే ఆయన జపించారని విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు.

"సిద్దిపేట సభలో రేవంత్ ముఖంలో తీవ్ర నిరాశ, అసహనం కనిపించాయి. రేవంత్‌రెడ్డి మా పేర్లు 140 సార్లు తలచుకున్నారు. నేను తాటిచెట్టును నిజమే.. రేవంత్ గన్నేరు చెట్టులా ఉన్నారు. కుట్రలు చేయడం తప్ప.. మంచి చేయాలన్న ఆలోచన ఆయనకు లేదు. అన్నీ అబద్ధాలే తప్ప.. ప్రజలకు పనికొచ్చే మాట ఒక్కటీ లేదు. సొంతపార్టీ ఎమ్మెల్యేలే సీఎం అవినీతి గురించి మాట్లాడుతున్నారు. పాలన బాగోలేదని అధికార పార్టీ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి అంటున్నారు. బీఆర్ఎస్‌ను ఎప్పుడు అధికారంలోకి తెచ్చుకుందామా అని ప్రజలు ఎదురుచూస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చూపించాం. పలువురు నేతలు కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. రేవంత్‌లో ఫ్రస్ట్రేషన్ కనిపిస్తోంది. సిద్దిపేటలో నాపై ఆయన పోటీచేయాలి.. అక్కడే తేల్చుకుందాం" అని హరీశ్‌రావు సవాల్ విసిరారు.

454 చెట్ల నరికివేత... వ్యాపారికి రూ.5 కోట్ల జరిమానా

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: ఉత్తర్‌ప్రదేశ్‌లోని తాజ్ ట్రపేజియం జోన్ (టీటీజెడ్)లో సుప్రీం కోర్టు ఉత్తర్వులను ధిక్కరించి 454 చెట్లను నరికివేసిన స్థిరాస్తి వ్యాపారి జైలు శిక్షతో పాటు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. చెట్లు నరికిన భూమి అతని సొంతమే అయినప్పటికీ మథుర-బృందావన్‌లోని ఆ ప్రాంతం సుప్రీంకోర్టు నియమిత పర్యావరణ కమిటీ పర్యవేక్షణ పరిధిలో ఉంది. రక్షిత అటవీ ప్రాంతానికి చెందిన రహదారి చెంతనే ఉన్న దాల్మియా ఫామ్స్‌ను కొనుగోలు చేసిన శంకర్ అగర్వాల్..2024 సెప్టెంబరులో స్థిరాస్తి వ్యాపారంలో భాగంగా ఇళ్ల నిర్మాణం కోసం రాత్రికి రాత్రే 454 వృక్షాలను కూల్చివేశారు. కోర్టు ధిక్కరణ కేసు నమోదు కాగా 2025 మార్చిలో జస్టిస్ ఏ.ఎస్.ఓక్ నేతృత్వంలోని సుప్రీం ధర్మాసనం ఒక్కో వృక్షానికి రూ.లక్ష చొప్పున 4.54కోట్ల జరిమానా విధించి డిపాజిట్ చేయాలని ఆదేశించింది. దీంతో పాటు నష్టపరిహారంగా రూ.2కోట్లను వెచ్చించి 9 ఎకరాల భూమిని కొనుగోలు చేసి అటవీప్రాంతంగా అభివృద్ధి చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి వ్యాపారి అప్పగించారు. అంతేకాకుండా నెల రోజుల పాటు జైలు శిక్ష అనుభవించాడని కూడా గురువారం సుప్రీంకోర్టులో కేసు విచారణ సందర్భంగా వ్యాపారి తరఫు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వెల్లడించారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్న సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం కోర్టు ధిక్కరణ కేసు ముగింపులో భాగంగా శంకర్ అగర్వాల్‌కు మరో రూ.50 లక్షల జరిమానా విధించింది.

రైల్వే కోడూరు ఘటనను తీవ్రంగా పరిగణించిన మంత్రి లోకేశ్

మొదటిపేజీ తరువాయి



అమరావతి: విద్యార్థినులపై ఈవ్‌టీజింగ్ ఘటనకు సంబంధించి 'ఈటీవీ'లో వచ్చిన కథనానికి మంత్రి నారా లోకేశ్ (చ్ఝీఝీ ూశీఎవంష్ట్ర) స్పందించారు. విద్యార్థినులు పాఠశాలకు వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి రావడం దారుణమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతి జిల్లా రైల్వే కోడూరులో పాఠశాల బయట విద్యార్థినులు ఈవ్‌టీజింగ్ వేధింపులు ఎదుర్కొంటున్నారన్న ఈటీవీ కథనం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని తెలిపారు. చదువుకోవడానికి వెళ్లే విద్యార్థినులకు భద్రత ఉండాలని స్పష్టం చేశారు. ఈఘటనపై తక్షణమే చర్యలు తీసుకోవాలని తిరుపతి జిల్లా కలెక్టర్, పోలీసు అధికారులను ఆదేశించారు. బాలికలకు పూర్తి రక్షణ కల్పించాలని, వేధింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శనివారం నవంబర్ 21, 2026

గోదావరి జలాల తరలింపునకు ట్రయల్ రన్ చేపట్టేందుకు ఏర్పాట్లు

రెండు రోజుల్లో గోదావరి అదనపు జలాల అనుసంధాన పనుల పూర్తి లక్ష్యం

అటవీ ప్రాంతంలో 150 మీటర్ల మేర రాతి పొరల తొలగింపుతో పనుల్లో జాప్యం

ఘన్‌పూర్ ఎంబీఆర్ వద్ద జలమండలి చేపట్టిన జంక్షన్ పనులు పూర్తిలి

రోజుకు 40 ఎంజీడీల అదనపు గోదావరి జలాల తరలింపునకు చర్యలు

సింగూరు- మంజీరా నీటి లభ్యత తగ్గుతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు వేగవంతం

1600 మి.మీ. వ్యాసం గల పైప్‌లైన్ అనుసంధాన పనులను పరిశీలించిన జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, మిషన్ భగీరథ ఈఎన్‌సీ కృపాకర్ రెడ్డి

హైదరాబాదు నవంబర్ 20 జన తెలంగాణ

హైదరాబాద్ మహానగరానికి తాగునీటి సరఫరాలో అంతరాయాలు తలెత్తకుండా సింగూరు- మంజీరా జలాలకు ప్రత్యామ్నాయంగా గోదావరి అదనపు జలాలను తరలించేందుకు జలమండలి చేపట్టిన పనులు తుది దశకు చేరుకున్నాయి. మల్లన్నసాగర్ నుంచి ఘన్‌పూర్ మాస్టర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (ఎంబీఆర్)కు గోదావరి జలాలను తరలించేందుకు చేపడుతున్న 1600 మి.మీ. వ్యాసం గల మిషన్ భగీరథ- జలమండలి పైప్‌లైన్ అనుసంధాన పనులను రెండు రోజుల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

ఈ నేపథ్యంలో జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి, మిషన్ భగీరథ ఇంజినీర్ ఇన్ చీఫ్ కృపాకర్ రెడ్డితో కలిసి శు



క్రవారం పైప్‌లైన్ అనుసంధాన పనులను పరిశీలించారు. పనుల పురోగతి, సాంకేతిక అంశాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసి, ట్రయల్ రన్‌కు సిద్ధం కావాలని ఆదేశించారు.

అటవీ ప్రాంతంలో రాతి పొరలతో జాప్యం:

వాస్తవానికి ఈ నెల 15 నాటికే పైప్‌లైన్ నిర్మాణం, అనుసంధాన పనులను పూర్తి చేయాలని తొలుత లక్ష్యంగా నిర్దేశించారు. అయితే, అటవీ ప్రాంతం గుండా వెళ్లే 150 మీటర్ల పైప్‌లైన్ మార్గంలో భారీ రాతి పొరలను తొలగించాల్సి రావడంతో పనుల్లో జాప్యం ఏర్పడింది. దీంతో నిర్ణీత గడువులోగా పనులు పూర్తి కాలేకపోయాయి. ప్రస్తుతం మిగిలిన పనులను వేగవంతంగా కొనసాగిస్తున్నామని, రెండు రోజుల్లో అన్ని విధాలుగా పూర్తి చేసి, అనంతరం ట్రయల్ రన్ ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు వివరించారు.

ఘన్‌పూర్ వద్ద జంక్షన్ పనులు పూర్తి:

మరోవైపు ఘన్‌పూర్ ఎంబీఆర్ ప్రాంగణంలో జలమండలి ఆధ్వర్యంలో చేపట్టిన పైప్‌లైన్ జంక్షన్ పనులు ఇప్పటికే అన్ని విధాలుగా పూర్తయ్యాయి. ఈ జంక్షన్ వినియోగానికి సిద్ధంగా ఉంది. మిషన్ భగీరథ పైప్‌లైన్ అనుసంధాన పనులు పూర్తయిన వెంటనే ట్రయల్ రన్ చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

సింగూరు--మంజీరా జలాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు:

ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో సింగూరు- మంజీరా జలవనరుల్లో నీటి లభ్యత తగ్గుతున్న దృష్ట్యా నగర తాగునీటి సరఫరాకు జలమండలి ముందస్తు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా రోజుకు 40 ఎంజీడీల అదనపు గోదావరి జలాలను నగరానికి అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది. ముఖ్యంగా సింగూరు- మంజీరా జలాలపై ఆధారపడిన ప్రాంతాలకు నీటి సరఫరాలో ఏర్పడే లోటును సుమారు 50 శాతాన్ని గోదావరి అదనపు జలాలను తరలించి భర్తీ చేయనున్నారు.

పైప్‌లైన్ పనులను వేగవంతం చేయడంతోపాటు మిషన్ భగీరథ, జలమండలి అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎండీ అశోక్ రెడ్డి సూచించారు. మిగిలిన సాంకేతిక పనులను పూర్తి చేసి, ట్రయల్ రన్ నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జలమండలి టెక్నికల్ డైరెక్టర్ ప్రభు, సీజీఎం బలరాం రాజు, మిషన్ భగీరథ చీఫ్ ఇంజినీర్ రాంచందర్ నాయక్, ఎస్సీ వెంకట్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

టీజీఎస్ ఆర్టీసీ హైదరాబాద్ జోన్‌లో 63 మంది సిబ్బందికి పదోన్నతులు.

వివిధ హోదాల్లో ఉద్యోగులకు ఉన్నత అవకాశాలు :

హైదరాబాద్ జోన్ ఈడీ ఖుశ్రో షా ఖాన్.

హైదరాబాద్ నవంబర్ 20 జన తెలంగాణ

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ు+ూ=ుజ) హైదరాబాద్ జోన్ పరిధిలో ఉద్యోగుల పదోన్నతుల ప్రక్రియలో భాగంగా మొత్తం 63 మంది ఉద్యోగులకు వివిధ ఉన్నత హోదాల్లో పదోన్నతులు కల్పిస్తూ హైదరాబాద్ జోన్ ఈడీ ఖుశ్రో షా ఖాన్

ఉత్తర్వులు జారీ చేశారు.

పదోన్నతుల వివరాలు :

1. జూనియర్ అసిస్టెంట్ (ఫైనాన్స్) -- 28 మంది.

పదోన్నతి పొందిన వారిలో

23 మంది కండక్టర్లు

3 మంది డ్రైవర్లు

2 మంది ఆఫీసర్లు (=జం)

2. జూనియర్ అసిస్టెంట్ (పర్సనల్) -- 27 మంది.

పదోన్నతి పొందినవారిలో

27 మంది కండక్టర్లు.

ఈ పదోన్నతుల కోసం 25-05-2025న నిర్వహించిన డిపార్ట్‌మెంటల్ రాత పరీక్షతో పాటు, 27-07-2025న నిర్వహించిన కంప్యూటర్ స్కిల్ టెస్ట్‌లో అభ్యర్థులు అర్హత సాధించారు.

3. డిప్యూటీ సూపరింటెండెంట్ (ట్రాఫిక్) -- 8 మంది.

పదోన్నతి పొందిన వారిలో డిపో కంట్రోలర్లు (ణజం), ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు (ుx-xxx), ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు (ుxం) నుంచి మొత్తం 8 మందికి డిప్యూటీ సూపరింటెండెంట్ (ట్రాఫిక్) హోదాలో పదోన్నతులు కల్పించారు.

ఈ సందర్భంగా టీజీఎస్ ఆర్టీసీ వీసీ అండ్ ఎండీ డాక్టర్ అనిల్ కుమార్ పదోన్నతులు పొందిన ఉద్యోగులకు అభినందనలు తెలియజేస్తూ, వారు మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి సంస్థ ప్రతిష్టను పెంపొందించడంతో పాటు ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

టీజీఎస్ ఆర్టీసీ హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఖుశ్రో షా ఖాన్ మాట్లాడుతూ, పదోన్నతులు పొందిన ఉద్యోగులందరికీ అభినందనలు తెలిపారు. కొత్త బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని సూచించారు. ఉద్యోగుల ప్రతిభ, అర్హతలకు తగిన గుర్తింపునిస్తూ పదోన్నతులు కల్పించడం ద్వారా సిబ్బందిలో మరింత ఉత్సాహం, పని పట్ల నిబద్ధత పెరుగుతాయని ఈడీ ఖుశ్రో షా ఖాన్ పేర్కొన్నారు.

+ఎవీజ పరిధిలోని వ్యాపారులు 2027 సంవత్సరానికి గాను నవంబర్ 30లోపు తమ ట్రేడ్ లైసెన్స్‌లను పునరుద్ధరించుకోవాలని సూచన

హైదరాబాద్, నవంబర్ 20, జన తెలంగాణ

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (+ఎవీజ) పరిధిలో వ్యాపారాలు, దుకాణాలు మరియు వాణిజ్య సంస్థలను నిర్వహిస్తున్న వారందరూ, అదనపు జరిమానాలను నివారించేందుకు, తమ ప్రస్తుత ట్రేడ్ లైసెన్స్‌లను 2027 సంవత్సరం (జనవరి 1 నుండి డిసెంబర్ 31, 2027 వరకు) కోసం నవంబర్ 30, 2026లోపు పునరుద్ధరించుకోవాలని కోరింది.

2026 సంవత్సరానికి పొందిన ట్రేడ్ లైసెన్స్‌లు డిసెంబర్ 31, 2026 వరకు చెల్లుబాటులో ఉంటాయని +ఎవీజ కమిషనర్ తెలిపారు. 'కోర్ అర్బన్ రీజియన్ (ఇంటిగ్రేటెడ్ గవర్నెన్స్) బిల్లు, 2026' (జఖ=జు బిల్లు)లోని సెక్షన్ 60(1) ప్రకారం, +ఎవీజ కమిషనర్ జారీ చేసిన చెల్లుబాటు అయ్యే ట్రేడ్ లైసెన్స్ లేకుండా ఎవరూ కార్పొరేషన్ పరిధిలో వ్యాపారాన్ని లేదా వాణిజ్య సంస్థను నిర్వహించకూడదు.

వ్యాపారులు తమ ప్రస్తుత లైసెన్స్‌ల గడువు ముగియడానికి ముందు నిర్ణీత 30 రోజుల వ్యవధిలో, అంటే నవంబర్ 30, 2026లోపు పునరుద్ధరణ దరఖాస్తులను సమర్పించుకోవాలని సూచించడమైనది.

గడువు దాటిన తర్వాత పునరుద్ధరణ చేసుకుంటే విధించే



జరిమానాల వివరాలు ఇలా ఉన్నాయి:

నవంబర్ 30, 2026 వరకు: నిర్ణీత గడువులోపు దరఖాస్తు చేసుకుంటే ఎటువంటి జరిమానా ఉండదు.

డిసెంబర్ 1, 2026 నుండి జనవరి 31, 2027 వరకు: బై-లా 4(అ) ప్రకారం, 60 రోజుల వరకు ఆలస్యమైతే 25% జరిమానా విధిస్తారు.

ఫిబ్రవరి 1, 2027 నుండి: బై-లా 4(అఅ) ప్రకారం, 60 రోజులకు మించి ఆలస్యమైతే 50% జరిమానా విధిస్తారు.

సెప్టెంబర్ 7, 2017 నాటి స్టాండింగ్ కమిటీ తీర్మానం నెం.19 ప్రకారం, చెల్లుబాటు అయ్యే వాణిజ్య లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహిస్తే, గుర్తింపు సమయంలో 100% జరిమానా విధించబడుతుందని, ఆ తర్వాత వ్యాపారి అవసరమైన లైసెన్స్ పొందే వరకు ప్రతి నెలా అదనంగా 10% జరిమానా విధించబడుతుందని కార్పొరేషన్ మరింత స్పష్టం చేసింది.

వ్యాపారులు తమ పునరుద్ధరణ దరఖాస్తులను అధికారిక +ఎవీజ వెబ్‌సైట్ (ష్ట్రజూం://స్త్రష్ట్రఎఎ.స్త్రశీజ.అఅ), మై క్యూర్ యాప్, మీ-సేవా కేంద్రాలు లేదా +ఎవీజ పరిధిలోని ఏదైనా పౌర సేవా కేంద్రం ద్వారా సౌకర్యవంతంగా సమర్పించవచ్చు.

కొత్త వ్యాపార కార్యకలాపాలను ప్రారంభించే సంస్థలు కూడా తమ కార్యకలాపాలను ప్రారంభించే ముందు వాణిజ్య లైసెన్స్ పొందవలసి ఉంటుంది.

+ఎవీజ అంతటా నియంత్రణ సమ్మతిని మరియు క్రమబద్ధమైన వాణిజ్య కార్యకలాపాలను నిర్ధారించడంలో కార్పొరేషన్‌కు సహకరించాలని, అలాగే నిర్దేశించిన గడువులోగా తమ లైసెన్స్‌లను పునరుద్ధరించుకోవాలని వ్యాపారులకు మరియు వ్యాపార సంస్థలకు +ఎవీజ విజ్ఞప్తి చేస్తోంది.

ఎల్లారెడ్డి పేట డిగ్రీ కాలేజ్ పరిరక్షణకు టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత ఆర్థిక సాయం

మూడేళ్లుగా పెండింగ్ లో ఉన్న కాలేజ్ గుర్తింపు ఫీజు 1,30, 800 చెల్లింపు

పాంచజన్య సంకల్పంలో ప్రధానమైన ఉచిత విద్య భాగంగా ప్రభుత్వ డిగ్రీ కాపాడుకునేందుకే సాయం అందజేత

కవితకు కృతజ్ఞతులు తెలిపిన కాలేజ్ విద్యార్థులు, సిబ్బంది

హైదరాబాద్ నవంబర్ 20 జన తెలంగాణ

సిరిసిల్ల నియోజకవర్గంలోని ఎల్లారెడ్డి పేటలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ గుర్తింపు రద్దు కాకుండా అవసరమైన ఆర్థిక సాయాన్ని అందించేందుకు తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ముందుకు వచ్చారు. కాలేజ్ గుర్తింపు కోసం ఏటా యూనివర్సిటీకి చెల్లించాల్సిన ఫీజును గత మూడేళ్లుగా చెల్లించటం లేదు. దీంతో లక్షా 30 వేల 8 వందల బకాయి చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ ఫీజును చెల్లించకపోతే గుర్తింపు రద్దవుతుందన్న ఆవేదనతో కాలేజ్ పరిరక్షణ కమిటీ ఎంతో మంది దాతలను సంప్రదించింది. కానీ ఎవరి నుంచి కూడా సాయం అందలేదు. చివరగా సిరిసిల్ల టీఆర్ఎస్ ఇంఛార్జ్ మజీద్ ను సాయం కోరగా ఆయన ఈ విషయాన్ని టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత దృష్టికి తీసుకొచ్చారు. దీంతో వెంటనే స్పందించిన కవిత గారు ఆ మొత్తాన్ని తానే చెల్లిస్తానని హామీ ఇచ్చారు. టీఆర్ఎస్ పాంచజన్య సంకల్పం లో ఉన్న ఐదు కీలకాంశాల్లో ఉచిత విద్యనే ప్రధానమైందని..ప్రభుత్వ విద్యను కాపాడేందుకు తమ వంతుగా ఏ సాయమైనా చేస్తామని ఈ సందర్భంగా కవిత గారు అన్నారని మజీద్



తెలిపారు. ఎంతో పోరాటం చేసి సాధించుకున్న డిగ్రీ కాలేజ్ గుర్తింపు రద్దు కాకుండా ఆర్థిక సాయం అందించిన కవిత గారికి కాలేజ్ విద్యార్థులు, సిబ్బంది తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. కవిత ఆర్థికసాయం అందించేందుకు ముందుకు వచ్చిన విషయాన్ని ఆయన కాలేజ్ విద్యార్థులకు సిబ్బంది తెలుపగా వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు అల్లె శంకర్ , కదిరె రేణుక, మౌనిక, జావిద్, కదిరె భాస్కర్, శ్రీహరి, సాయి ప్రేమ్, సత్యం రెడ్డి, రాజేష్, హాజీ బాబా, భూపతి, అరుణ్ రెడ్డి, షబానా, మల్లవ్వ, దేవేంద్ర పరుశరాములు, అంకుష్ తదితరులు పాల్గొన్నారు

ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం

హైదరాబాద్ నవంబర్ 20 జన తెలంగాణ

సూరారం చెరువు నుంచి శివాలయ నగర్‌లోని 14 ఎంఎల్‌డీ ఎస్టీపీ వరకు చేపట్టిన 800 ఎంఎం సీవరేజ్ పైప్‌లైన్ నిర్మాణ పనులు 95 శాతం పూర్తయ్యాయి. మిగిలిన పనుల కోసం తాగునీటి పైప్‌లైన్ మార్పిడి పనులు చేపట్టనున్నారు.

ఈ పనులు సూరారం ప్రధాన రహదారిలో మల్లారెడ్డి ఆసుపత్రి ఎదురుగా 700 ఎంఎం డయా గల తాగునీటి పైప్‌లైన్ మార్పు పనులను తేది: 21.11.2026, శనివారం రాత్రి 9 గంటల నుంచి తేదీ 22.11.2026 ఆదివారం రాత్రి 9 గంటలకు చేపడతారు.

కావున ఈ 24 గంటలు కింద పేర్కొన్న ప్రాంతాల్లో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. ఆయా ప్రాంతాల్లో తాగునీటి సరఫరా పూర్తిగా లేదా పాక్షికంగానూ నీటిసరఫరా జరిగే అవకాశం ఉంది.

అంతరాయం ఏర్పడే ప్రాంతాలు:

1. సూరారం వార్డు: విశ్వకర్మ కాలనీ, వైష్ణవి నగర్, వేమారెడ్డి నగర్, లక్ష్మీనగర్, సూరారం గ్రామం.

2. సాయిబాబా నగర్ వార్డు: తెలుగు తల్లి నగర్, జై భీమ్ నగర్, మైత్రి నగర్, సూరారం కాలనీ.

కావున అంతరాయం ఏర్పడనున్న ప్రాంతాల్లోని వినియోగదారులు నీటిని పొదుపుగా వాడుకోగలరని కోరడమైనది.

సుమ చేతుల మీదుగా అమీర్‌పేటలో "వరం"తొలి ఫ్లాగ్‌షిప్ స్టోర్ ప్రారంభం

హైదరాబాద్ నవంబర్ 2 జన తెలంగాణ





ఫైన్ ఫ్యాషన్ జ్యువెలరీలో ఆధునిక లగ్జరీ అనుభూతిని అందించనున్న ఎూ=ూవీ హైదరాబాద్‌లోని అమీర్‌పేటలో ఎూ=ూవీ తన తొలి ఫ్లాగ్‌షిప్ స్టోర్‌ను నవంబర్ 20, 2026న ఘనంగా ప్రారంభించింది. ప్రముఖ యాంకర్, నటి, నిర్మాత సుమ గారు ఉదయం 10 గంటలకు ఈ స్టోర్‌ను ప్రారంభించారు.

ఆధునిక హంగులతో రూపొందించిన ఈ 1,500 చదరపు అడుగుల స్టోర్‌లో వివిధ రకాల ఫ్యాషన్ జ్యువెలరీ అందుబాటులో ఉన్నాయి. ఇయర్‌రింగ్స్, నెక్లెస్‌లు, రింగ్స్, బ్రేస్‌లెట్స్, హారాలు, వడ్డాణాలు, ప్రత్యేకంగా రూపొందించిన జ్యువెలరీ సెట్స్ వంటి విస్తృత శ్రేణి ఆభరణాలను ఇక్కడ కస్టమర్లు వీక్షించడంతో పాటు ధరించి తమకు నచ్చిన స్టైల్స్‌ను ఎంచుకోవచ్చు.

ఈ సందర్భంగా ఎూ=ూవీ వ్యవస్థాపకురాలు, జజూ ప్రియాంక వేములూరి మాట్లాడుతూ..

"మా ఎూ=ూవీ తొలి స్టోర్‌ను ప్రారంభించడం ఎంతో ప్రత్యేకమైన సందర్భం. మా డిజైన్ ఆలోచనలను, ఆభరణాల నాణ్యతను, ప్రత్యేకతను, వైవిధ్యాన్ని కస్టమర్లు నేరుగా అనుభూతి చెందేలా ఈ స్టోర్‌ను ఏర్పాటు చేశాం. సంప్రదాయ జ్యువెలరీ షోరూమ్‌లా కాకుండా, ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత అభిరుచికి అనుగుణంగా ఆభరణాలను ఎంచుకుని తమ స్టైల్‌ను వ్యక్తపరిచే ప్రత్యేకమైన ప్రదేశంగా ఈ స్టోర్ ఉండాలని కోరుకున్నాం" అని తెలిపారు.

ప్రారంభోత్సవ ప్రత్యేక ఆఫర్

ఎూ=ూవీ స్టోర్‌లో ప్రతి రూ.5,000 విలువైన కొనుగోలుపై ఒక ఉచిత బంగారు నాణెం అందిస్తున్నారు.

తెలంగాణ శాసనసభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ గారు సిద్దిపేట జిల్లాలోని కొమరవెల్లి మల్లికార్జున స్వామి (మల్లన్న స్వామి) వారిని దర్శించుకున్నారు.



హైదరాబాద్ నవంబర్ 20 జన తెలంగాణ

ఆలయానికి చేరుకున్న స్పీకర్ గారికి ఆలయ ఈవో శ్రీకాంత్ రావు, అధికారులు, అర్చకులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.

అనంతరం గర్భాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందించి, స్వామివారి శేష వస్త్రాలను, తీర్థ ప్రసాదాలను, స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా స్పీకర్ గారు మాట్లాడుతూ.. కొమరవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి (మల్లన్న స్వామి) వారిని దర్శించుకున్నందుకు సంతోషంగా ఉంది. కొమరవెల్లి మల్లన్న స్వామి తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవం.

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి, పాడి, పంటలతో రైతులు, ప్రజలు సంతోషంగా, క్షేమంగా ఉండాలని స్వామి వారిని వేడుకున్నాను. ఆర్థిక సవాళ్లను ఎదుర్కొనే శక్తిని రాష్ట్ర ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి ఇవ్వాలని ప్రార్థించాను.

భక్తుల విశ్వాసానికి, తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన ఈ పుణ్యక్షేత్రాన్ని దర్శించుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను. రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని, తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని స్వామి వారిని ప్రార్థించాను.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

ఒకే బృందం -- ఒకే లక్ష్యం -- అత్యుత్తమ ప్రగతి

వచ్చే వేసవి విద్యుత్ డిమాండ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు కార్యాచరణ ప్రణాళికలు
33/11 కేవీ సబ్‌స్టేషన్ల వద్ద బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ (దీజూూ) ఏర్పాటుకు ప్రతిపాదనలు -- +×ూ ఆధారిత నెట్‌వర్క్ ప్లానింగ్‌కు ప్రాధాన్యం
భవిష్యత్ విద్యుత్ అవసరాలను ముందుగానే అంచనా వేసి పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలి --
ు+ూ్రాణజూ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్



హైదరాబాద్, నవంబర్ 20 జన తెలంగాణ
రానున్న వేసవిలో పెరగనున్న విద్యుత్ డిమాండ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొంటూ, విద్యుత్ పంపిణీ వ్యవస్థపై అదనపు భారం పడకుండా పటిష్టమైన ముందస్తు కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని ు+ూ్రాణజూ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. భవిష్యత్ విద్యుత్ అవసరాలను ముందుగానే అంచనా వేస్తూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని పంపిణీ నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేయాలని స్పష్టం చేశారు.
మింట్ కాంపౌండ్‌లోని సంస్థ ప్రధాన కార్యాలయంలో డైరెక్టర్లు, చీఫ్ ఇంజినీర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో వచ్చే వేసవి కార్యాచరణ ప్రణాళిక, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ (దీజూూ), రియాక్టివ్ పవర్ నియంత్రణ, వోల్టేజ్ నిర్వహణ, +×ూ ఆధారిత నెట్‌వర్క్ మ్యాపింగ్, భవిష్యత్ విద్యుత్ లోడ్ అంచనాలపై సీఎండీ సమగ్రంగా సమీక్షించి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.
వచ్చే వేసవికి ముందస్తు కార్యాచరణ ప్రణాళిక
పగటిపూట అందుబాటులో ఉండే సౌర విద్యుత్‌తో బ్యాటరీలను ఛార్జ్ చేసి, సాయంత్రం వేళ విద్యుత్ డిమాండ్ అధికంగా ఉన్న సమయంలో నిల్వ చేసిన విద్యుత్‌ను వినియోగించడం ద్వారా పవర్ ట్రాన్స్‌ఫార్మర్లపై ఒత్తిడిని తగ్గించవచ్చని తెలిపారు.
పట్టణ ప్రాంతాల్లో సాయంత్రం వేళ పెరిగే గృహ విద్యుత్ వినియోగం, గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ అవసరాల కారణంగా ఏర్పడే విద్యుత్ డిమాండ్‌ను సమగ్రంగా విశ్లేషించాలని, ఓవర్‌లోడ్‌కు గురవుతున్న డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద కూడా చిన్నస్థాయి బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని ఆదేశించారు.
సోలార్ ఇన్వర్టర్ల ద్వారా రియాక్టివ్ పవర్ నియంత్రణ
విద్యుత్ వ్యవస్థలో అవసరానికి అనుగుణంగా రియాక్టివ్ పవర్‌ను సరఫరా చేయడం, గ్రహించడం సాధ్యమయ్యేలా సోలార్ ఇన్వర్టర్ల సాంకేతిక సామర్థ్యాలను వినియోగించుకునే మార్గాలను అన్వేషించాలని సీఎండీ సూచించారు. ఈ అంశంపై వీ=, ప్రొటెక్షన్ ఇంజినీరింగ్ నిపుణులతో చర్చించి, సంబంధిత డైరెక్టర్ల సమన్వయంతో ఆచరణ సాధ్యమైన సాంకేతిక పరిష్కారాలను రూపొందించాలని ఆదేశించారు.
వోల్టేజ్ నిర్వహణకు ఆధునిక సాంకేతిక పరిష్కారాలు
ఈ క్రమంలో కెపాసిటర్ బ్యాంకుల స్విచింగ్‌ను ఆపరేటర్లపై ఆధారపడకుండా ఆటోమేటిక్ విధానంలో నిర్వహించేలా చర్యలు చేపట్టాలని, సబ్‌స్టేషన్లలో ఇప్పటికే అందుబాటులో ఉన్న ×జుణ రిలేల్లోని ఓవర్ వోల్టేజ్ ప్రొటెక్షన్ సదుపాయాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఆదేశించారు.
అదేవిధంగా, వోల్టేజ్ నియంత్రణలో ఆధునిక సాంకేతిక పద్ధతులను అన్వేషించి, తక్కువ వ్యయంతో వోల్టేజ్ స్థాయిలను మెరుగుపరిచే సమర్థవంతమైన పరిష్కారాలను గుర్తించాలని అధికారులకు సూచించారు. అందుబాటులో ఉన్న ప్రత్యామ్నాయాలను సాంకేతికంగా, ఆర్థికంగా విశ్లేషించి తగిన ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు.
భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా +×ూ ఆధారిత నెట్‌వర్క్ ప్లానింగ్
విద్యుత్ కనెక్షన్ కోసం వినియోగదారులు దరఖాస్తు చేసిన తర్వాత మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించే సంప్రదాయ విధానానికి బదులుగా, భవిష్యత్తులో ఆయా ప్రాంతాల్లో ఏర్పడనున్న నిర్మాణాలు, వాటి విద్యుత్ అవసరాలను ముందుగానే అంచనా వేసి నెట్‌వర్క్‌ను సిద్ధం చేసే విధానాన్ని అమలు చేయాలని సీఎండీ స్పష్టం చేశారు.
+×ూ మ్యాపింగ్: సబ్‌స్టేషన్లు, ఫీడర్లు, విద్యుత్ లైన్లు, ఖాళీ స్థలాలు, భవిష్యత్తులో నిర్మాణం కానున్న అపార్ట్‌మెంట్లు, వాణిజ్య సముదాయాలు, భారీ విద్యుత్ లోడ్ కలిగిన కేంద్రాలను భౌగోళిక వివరాలతో సహా +×ూ మ్యాప్‌లో పొందుపరచాలి. వాస్తవ భౌగోళిక పరిస్థితులను ప్రతిబింబించేలా సమగ్ర మ్యాపింగ్ చేపట్టాలని సూచించారు.
లోడ్ అంచనా కాలిక్యులేటర్: అపార్ట్‌మెంట్ల ఫ్లోర్ స్పేస్ ఏరియా (ఖీశ్రీశీశీతీ ూజుఝఎవ ూతీఝు), అంతస్తుల సంఖ్య, వినియోగదారుల కేటగిరీ తదితర వివరాల ఆధారంగా నిర్మాణ దశలోనే భవిష్యత్ విద్యుత్ అవసరాన్ని అంచనా వేసేందుకు ప్రత్యేక అంతర్గత కాలిక్యులేటర్‌ను రూపొందించాలని ఆదేశించారు.
ముందస్తు నెట్‌వర్క్ ప్రణాళిక:
రాబోయే ఒకటి నుంచి మూడేళ్లలో ఏర్పడే విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా కొత్త 33/11 కేవీ సబ్‌స్టేషన్ల ఏర్పాటు, ప్రస్తుత సబ్‌స్టేషన్ల సామర్థ్య పెంపు, కొత్త ఫీడర్ల నిర్మాణం, స్విచింగ్ స్టేషన్ల ఏర్పాటు, ఓవర్‌లోడ్ ఫీడర్ల బలోపేతం వంటి అంశాలపై సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.
100 వీఔ వంటి భారీ సామర్థ్యం కలిగిన సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేయడం మాత్రమే సరిపోదని, వాటికి అనుసంధానమైన విద్యుత్ పంపిణీ నెట్‌వర్క్‌ను కూడా భవిష్యత్ డిమాండ్‌కు అనుగుణంగా బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని సీఎండీ స్పష్టం చేశారు.
స్విచింగ్ స్టేషన్ల బలోపేతం, ూజుజ× ద్వారా చేపట్టే ప్రాజెక్టులు, సంస్థ అంతర్గత పెట్టుబడుల ద్వారా చేపట్టగల పనుల సాధ్యాసాధ్యాలను కూడా అధ్యయనం చేయాలని ఆదేశించారు.
సీనియర్ ఇంజినీర్లు వినూత్న ఆలోచనలతో ముందుకు రావాలి
సంస్థ అభివృద్ధి, విద్యుత్ పంపిణీ వ్యవస్థ సామర్థ్య పెంపు కోసం అధికారులు తమ క్షేత్రస్థాయి అనుభవం, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వినూత్న ఆలోచనలు, ఆచరణ సాధ్యమైన ప్రతిపాదనలను ముందుకు తీసుకురావాలని సీఎండీ పిలుపునిచ్చారు. కేవలం ఆదేశాల అమలుకే పరిమితం కాకుండా, సంస్థ అభివృద్ధికి దోహదపడే కొత్త ఆలోచనలను స్వయంగా ప్రతిపాదించాలని సూచించారు.
ఈ సమావేశంలో డైరెక్టర్ (ప్రాజెక్ట్స్, ఐటీ ఉ మాస్టర్ ప్లాన్) వట్టికొండ శివాజీ, డైరెక్టర్ (ఆపరేషన్స్, పీఉఎంఎం, ఐపీసీ ఉ ఆర్ఏసీ, ఎనర్జీ ఆడిట్ ఉ డీపీఈ) డాక్టర్ ఎన్. నరసింహులు, డైరెక్టర్ (కమర్షియల్) చిలుకమారి చక్రపాణి, డైరెక్టర్ (ఫైనాన్స్, రెవెన్యూ, హెచ్ఆర్డీ, ఐఆర్, లీగల్, మెడికల్ ఉ అసెస్మెంట్స్) పి. కృష్ణారెడ్డి, సీఈ (మాస్టర్ ప్లాన్), సీఈ (ఐపీసీ) పాండ్య నాయక్, సీఈ (ఆపరేషన్స్ ఉ మెయింటెనెన్స్) రవి కుమార్, సీఈ (రూరల్ జోన్) బాలస్వామి, సీఈ (ఆర్ఆర్ జోన్) గోపయ్య, సీఈ (మెట్రో జోన్) కరుణాకర్ బాబు, సీఈ (మేడ్చల్) రమేష్ బాబు, సీఈ (ఐటీ) మోహన్, సీఈ (కమర్షియల్) ప్రతిమ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కృత్రిమ మేధ (ూ×) దుర్వినియోగం జరుగుతున్న తీరు,

హైదరాబాద్ నవంబర్ 20 జన న తెలంగాణ
కృత్రిమ మేధ (ూ×) దుర్వినియోగం జరుగుతున్న తీరు, సినీనటులు, ప్రజల వ్యక్తిగత జీవితాల్లో సాంకేతికత ఆధారంగా.. ఉద్దేశపూర్వకంగా సమస్యలు సృష్టిచే ప్రయత్నాన్ని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా గారి ఇటీవలి హైదరాబాద్ పర్యటన సందర్భంగా.. ప్రముఖ సినీ నటుడు చిరంజీవి వివరించారు.
ఈ నేపథ్యంలో తాజాగా కృత్రిమ మేధ దుర్వినియోగం, మార్ఫింగ్, డీప్ ఫేక్, వాయిస్ క్లోనింగ్ వంటి చర్యలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేస్తూ.. అమిత్ షా గారికి.. చిరంజీవి రాసిన లేఖను నా ద్వారా అందించాలని కోరారు.
ఈ లేఖను అమిత్ షా గారికి వ్యక్తి గతంగా అందించాను. కృత్రిమ మేధ దుర్వినియోగం, డీప్‌ఫేక్ వంటి సాంకేతిక పరిజ్ఞానాల దుర్వినియోగాన్ని అరికట్టే విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం చాలా సీరియస్‌గా పనిచేస్తోంది. సాంకేతిక అభివృద్ధికి అనుగుణంగా వ్యక్తుల హక్కులు, వ్యక్తిగత గోప్యత, గౌరవానికి భంగం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ విషయంలో కఠిన చర్యలకోసం ప్రత్యేక చట్టం తీసుకురానుంది.
అమిత్ షా గారికి చిరంజీవి రాసిన లేఖలో.. కృత్రిమ మేధ దుర్వినియోగం కారణంగా సినీ కళాకారులు, ఫిల్మ్, టెలివిజన్ పరిశ్రమల్లోని వ్యక్తులకు జరుగుతున్న నష్టం గురించి వివరించి వీటిని అరికట్టాలని కోరారు. ఈ విషయంలో కేంద్ర హోంమంత్రి సానుకూలంగా స్పందించారు.
కళాకారులు దశాబ్దాల పాటు తీవ్రంగా శ్రమించి గుర్తింపు, పేరుప్రతిష్టలు సంపాదిస్తుంటారని, అలాంటి వారి ముఖం, గొంతు, సృజనాత్మక పనులను వారి అనుమతి లేకుండా, వారికి కనీసం సమాచారం ఇవ్వకుండా డిజిటల్‌గా పున:సృష్టిస్తున్నారని చిరంజీవి గారు తన లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కళాకారులు వ్యక్తిగతంగా,



వృత్తిపరంగా, ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని, మానసికంగా కుంగిపోవడంతో పాటు చేయని తప్పునకు సమాజంలో నమ్మకాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.
కృత్రిమ మేధను వినియోగించి వ్యక్తుల ముఖాలు, గొంతు, చిత్రాలు, రూపం గుర్తించగలిగేలా ఉన్న లక్షాలను వారి అనుమతి లేకుండా వాణిజ్య ప్రయోజనాల కోసం, తప్పుడు ఉద్దేశాలతో దుర్వినియోగం చేయకుండా అడ్డుకునేందుకు చట్టపరమైన రక్షణ కల్పించాలని చిరంజీవి కోరారు.
వ్యక్తులు, కళాకారుల గుర్తింపు, గొంతు, వారి ప్రదర్శనలను డిజిటల్ రూపంలో సృష్టించడం లేదా మార్పులు చేయడానికి ముందు ఆయా వ్యక్తులకు ముందస్తు సమాచారం ఇవ్వడం లేదా ముందస్తు సమ్మతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.
దురుద్దేశాలతో డీప్‌ఫేక్ సృష్టించడం, ప్రచారం చేయడం, ఇతరుల్లా నటించడం, కంటెంట్ దుర్వినియోగం చేయడం, కళాకారులు, వ్యక్తల పరువునష్టం కలిగించేలా కంటెంట్ వినియోగాన్ని నిరోధించేందుకు సమర్థవంతమైన సివిల్, క్రిమినల్ చట్టాల పరిధిలో పరిష్కారాలు, నేరాల తీవ్రతకు అనుగుణంగా శిక్షలు, తగిన చర్యలు తీసుకోవాలన్నారు.
చట్ట విరుద్ధంగా ూ× ద్వారా సృష్టించిన కంటెంట్‌పై ఫిర్యాదు చేసేందుకు వ్యవస్థలను బలోపేతం చేయడంతో పాటు, ఆ కంటెంట్ వెంటనే తొలగించే ప్రక్రియను వేగవంతం చేయాలని, ఇతరుల్లాగా నటించడం, లైంగిక వేధింపులు, వ్యక్తుల ప్రతిష్టకు భంగం కలిగించేలా ఉన్న కంటెంట్ విషయంలో త్వరితగతిన చర్యలు తీసుకునేలా చూడాలన్నారు.
మేధోసంపత్తి హక్కుల పరిరక్షణ, సినీ, టీవీ కళాకారులు, సాంకేతిక నిపుణులు, క్రియేటివ్ ప్రొఫెషనల్స్ ప్రదర్శనలు, ఆర్థికపరమైన హక్కులను పరిరక్షించేలా, ూ× ద్వారా దుర్వినియోగం కాకుండా తగిన రక్షణ కల్పించాలి. డీప్‌ఫేక్ దుర్వినియోగానికి సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారం కోసం ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసేలా చూడాలని చిరంజీవి కోరారు.
అనుమతి లేని, హానికరమైన కంటెంట్ సృష్టించేందుకు ూ× సాంకేతికతను దుర్వినియోగం చేసే వారిపైనే కాకుండా, అలాంటి కార్యకలాపాలకు పరోక్షంగా సహకరించే వారిపైనా చర్యలు తీసుకునేలా నిబంధనలు తీసుకురావాలన్నారు. తగిన నియంత్రణలు లేకుండా దుర్వినియోగ కార్యకలాపాలకు అవకాశం కల్పించే డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు, సర్వీస్ ప్రొవైడర్లు, ూ× టూల్స్ నిర్వాహకులపైనా జరిమానాలు, శిక్షలు విధించే అవకాశాలు పరిశీలించాలని కోరారు.
సమర్థవంతమైన నియంత్రణ వ్యవస్థను రూపొందించే సమయంలో ఫిల్మ్ ఛాంబర్లు, టీవీ సంస్థలు, నటీనటుల సంఘాలు, నిర్మాతలు, సాంకేతిక నిపుణులు, న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరపాలి. సంబంధిత అన్ని వర్గాల అభిప్రాయాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని సమగ్ర నియంత్రణ విధానాన్ని రూపొందించాలన్నారు.
ప్రపంచ దేశాల్లో ఇప్పటికే ూ× సాంకేతికత దుర్వినియోగాన్ని అరికట్టేందుకు పటిష్టమైన విధానాలు, నియంత్రణలు రూపొందించారు. ఆయా దేశాల్లో అమలవుతున్న ఉత్తమ విధానాలను అధ్యయనం చేసి, మన దేశ పరిస్థితులకు అనుగుణంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. (ఉదాహరణకు: యూకే క్రైమ్‌డ పోలీసింగ్ యాక్ట్ 2026 ప్రకారం, డీప్‌ఫేక్ చిత్రాలను రూపొందించడాన్ని నేరంగా పరిగణిస్తూ.. చట్టపరమైన చర్యలు తీసుకునే నిబంధనలు రూపొందించారు)

సైబరాబాద్ వ్యాప్తంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం 7వ రోజు -- ప్రభుత్వ కార్యాలయాలు, క్రీడా సముదాయాలు, కమ్యూనిటీ హాళ్లలో ప్రత్యేక పారిశుధ్య పనులు

సైబరాబాద్, నవంబర్ 20, జన తెలంగాణ
సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జవీజ) పరిధిలో కొనసాగుతున్న ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా, శుక్రవారం, నవంబర్ 20, 2026న లి7వ రోజు పారిశుధ్య కార్యక్రమాన్నిలి ప్రభుత్వ కార్యాలయాలు, క్రీడా సముదాయాలు మరియు కమ్యూనిటీ హాళ్లపై ప్రత్యేక దృష్టి సారిస్తూ విజయవంతంగా నిర్వహించింది.
ఈ కార్యక్రమంలో సెరిలింగంపల్లి, కూకట్‌పల్లి మరియు కుత్బుల్లాపూర్ జోన్ల పరిధిలోని వివిధ ప్రభుత్వ సంస్థలు, ప్రజా వినియోగ కేంద్రాలు మరియు కమ్యూనిటీ సదుపాయాల్లో పారిశుధ్య సిబ్బంది ప్రత్యేక శుభ్రత పనులు చేపట్టారు. ఆయా ప్రాంగణాలతో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేందుకు శుభ్రపరిచే, నిర్వహణ చర్యలు చేపట్టారు.
ఈ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా కార్పొరేషన్ పరిధిలో మొత్తం లి88 ప్రభుత్వ కార్యాలయాలు, 73 కమ్యూనిటీ హాళ్లు మరియు 25 క్రీడా సముదాయాల్లోలి పారిశుధ్య పనులు నిర్వహించారు.
అదనంగా, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న మరియు పరిసరాల పరిశుభ్రతకు ఆటంకంగా మారుతున్న లి13



నిరుపయోగంగా వదిలివేయబడిన వాహనాలనులి తొలగించారు. తద్వారా చెత్త పేరుకుపోయే ప్రాంతాలను నివారించడంతో పాటు బహిరంగ ప్రదేశాల పరిశుభ్రతను మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టారు.
ప్రభుత్వ కార్యాలయాలు, క్రీడా ప్రాంగణాలు కమ్యూనిటీ హాళ్లల రిశుధ్య ప్రమాణాలను మెరుగుపరచడం, చెత్త పేరుకుపోకుండా నివారించడం, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం.
సైబరాబాద్ పరిధిలో పరిశుభ్రతను నిరంతరం కొనసాగించేందుకు క్రమం తప్పకుండా పర్యవేక్షణ, సమన్వయంతో కూడిన క్షేత్రస్థాయి చర్యలు మరియు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను కొనసాగిస్తామని జవీజ పునరుద్ఘాటించింది.
అదేవిధంగా, నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా మరియు పర్యావరణహితంగా తీర్చిదిద్దేందుకు పౌరులు, ప్రభుత్వ సంస్థలు కమ్యూనిటీ సంఘాలు పారిశుధ్య సిబ్బందికి సహకరించాలని జవీజ విజ్ఞప్తి చేసింది.

సిద్దిపేట ఎల్లమ్మ తల్లి సాక్షిగా, నిజం చెప్పు.

ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్



హైదరాబాద్ నవంబర్ 20 జన తెలంగాణ
ముఖ్యమంత్రి చేసిన ఆరోపణలపై ఆన్సర్ ఇవ్వు.
హరీశ్ రావుకు ప్రభుత్వ విప్ బల్మూర్ వెంకట్ సవాల్.
దమ్ముంటే ముఖ్యమంత్రి చేసిన ఆరోపణలపై నోరు విప్పు.
ఉద్యమ సమయంలో ఆంధ్రా వాళ్లపై అక్కసు చూపించిన హరీష్ రావు, ఇప్పుడు అదే ఆంధ్రా వాళ్ళతో బిజినెస్ చేస్తున్నారు.
ఆంధ్రా విద్యా సంస్థలను వెళ్లగొడతామని బ్లాక్ మెయిల్ చేసి, వసూళ్లు చేసుకున్నారు
ఇప్పటికీ ఆంధ్రా వాళ్ళతో పాల వ్యాపారం చేస్తున్న, హరీష్ రావు, వాస్తవాలు ప్రజలకు చెప్పాలి
ఈ విషయం వాస్తవమో కాదో, హరీష్ ఆన్సర్ ఇవ్వడం లేదు అంటే...
అది నిజమని ఒప్పుకున్నట్లే కదా.అని
సిద్దిపేటలో సీఎం సభతో కాంగ్రెస్ కార్యకర్తలతో పాటు దీ=ూ లోని కొందరు నేతలు కూడా హ్యాపీ గా ఫీల్ అయ్యారన్నారు
బీజేపీ నేతలతో హరీశ్ రావు లోపాయికార ఒప్పందాలు వాస్తవం కాదా..?
లిబీజేపీ వాళ్ళతో నువ్వు చర్చలు జరిపింది నిజం కాదా... ఒట్టేసి చెప్పుఅని
లికవితలగానే హరీష్ రావు ను కూడా దీ=ూ బయటకు నెట్టేస్తుందనీ
లిసిద్దిపేటలో నీ కార్యకర్తలు, నాయకులు నిన్ను నమ్మడం లేదు అని అన్నారు
సిద్దిపేటలో దాదాపు 500 కోట్లతో అభివృద్ధి పనులలకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారనీ గుర్తు చేశారు
స్థానిక ఎమ్మెల్యేగా కనీసం ముఖ్యమంత్రి గారికి, ప్రభుత్వానికి కృతజ్ఞత తెలపలేని సంస్కార హీనుడు హరీశ్ రావు,అని ఎదవ చేశారు
నీకు దమ్ము ధైర్యం ఉంటే, నీకు సిగ్గు శరం ఉంటే...ముఖ్యమంత్రి చేసిన ఆరోపణలకు సమాధానం చెప్పు.
త్వరలోనే హరీష్ రావు గులాబీ పువ్వు వదిలి, కమలం పట్టుకోవడం ఖాయం. అని జోస్యం చెప్పారు
నీచమైన సంస్కృతికి నిదర్శనం కేటీఆర్
మా కుటుంబం ప్రమాదానికి గురైతే బీఆర్ఎస్ అనుకూల సోషల్ మీడియా లో తప్పుడుగా పోస్టులు పెట్టించడం కేటీఆర్ నీచమైన సంస్కృతికి నిదర్శనం. అని
లిదేవుడి మీద ఒట్టేసి చెబుతున్న.... నువ్వు చేస్తున్న చీకటి బాగోతాలు బయట పెడుతూనే వుంటా..అని హెచ్చరించారు
సాటి ప్రజ ప్రతినిధి ప్రమాదానికి గురైతే... బాధ పడాల్సింది పోయి... ప్రమాదం మంచిగానే జరిగిందని, పోస్టులు పెట్టించడం హేయమైన చర్య అని అన్నారు

బస్తీ దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్ నవంబర్ 20 జన తెలంగాణ
నందమూరి నగర్‌లోని బస్తీ దవాఖానను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి, ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలపై ఆరా తీశారు.



వైద్యం కోసం వచ్చిన రోగులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ గారు సూచించారు.

కాంగ్రెస్ నాయకురాలు కోట నీలిమా పై అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలు అనైతికం...

కోట నీలిమకు అసద్ క్షమాపణ చెప్పి మహిళల పట్ల గౌరవాన్ని కాపాడుకోవాలి..
టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్ నవంబరు 20 జన తెలంగాణ
కాంగ్రెస్ పార్టీ ఉపద్యక్షురాలు సనత్ నగర్ ఇంచార్జ్ డాక్టర్ కోట నీలిమపై ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలు అనైతికమని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ విషయమై ఆయన ఒక ప్రకటన చేస్తూ ఆ వ్యాఖ్యలు ఉపసంహరించుకొని ఆమెకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.
ఉత్తరప్రదేశ్‌లో ఒవైసీ రాజకీయ కార్యకలాపాలపై రాజ్యసభ ఎంపీ పవన్ ఖేరా వ్యంగ్యంగా స్పందిస్తూ, ఒవైసీ ని విమర్శించారని అందుకు ఒవైసీ పవన్ ఖేరా ను కానీ రాజకీయంగా కానీ విమర్శలు చేయాలి కానీ ఆయన సతీమణి నీలిమపై మాట్లాడడం రాజాకీయ దిగజారుడు అని అన్నారు.
"డాక్టర్ కోట నీలిమ తనకంటూ ప్రత్యేక గుర్తింపు ఉన్న మహిళ, రాజకీయ నాయకురాలని అన్నారు.
"పవన్ ఖేరాను విమర్శించే హక్కు ఒవైసీకి ఉంది. కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే హక్కు ఉంది. మా రాజకీయాలతో విభేదించే హక్కు కూడా ఉంది. కానీ రాజకీయ కక్షలను తీర్చుకోవడానికి ఒక మహిళ గౌరవాని కించపరచడం పద్ధతి కాదని అన్నారు.

అర్హులైన లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్ల పంపిణీ

ముప్కాల్‌లో పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి సీతక్క

హైదరాబాద్ నవంబరు 20 జన తెలంగాణ
బాల్కొండ: నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలోని ముప్కాల్ మండలంలో నూతన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి సీతక్క పాల్గొని లబ్ధిదారులకు నూతన పింఛన్లను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులతో వారు మాట్లాడారు. అర్హులైన పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, ఇతర అర్హత కలిగిన వర్గాలకు సామాజిక భద్రత కల్పించడంలో పింఛన్లు కీలక పాత్ర పోషిస్తాయని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.
ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ సూచించారు.
ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, ఈరవత్రి అనిల్, సునీల్ రెడ్డి, అవినాష్ రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శనివారం నవంబర్ 21, 2026

అంబీర్ చెరువు పునరుద్ధరణ పనులు ప్రారంభం

భూమిపూజ చేసి పనులను ప్రారంభించిన హైడ్రా కమిషనర్
చెరువు సహజ లక్షణాలను పునరుద్ధరించేందకు చర్యలు
ప్రత్యేక అతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

హైదరాబాద్, నవంబర్ 20: జన తెలంగాణ

ప్రగతినగర్లోని అంబీర్ చెరువును అత్యంత ఆకర్షణీయంగా అభివృద్ధి చేస్తామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ప్రకటించారు. చెరువు ఆక్రమణలతో పాటు.. పెద్దమొత్తంలో పేరుకుపోయిన పూడికను తొలగించి చెరువుకుండే సహజ లక్షణాలన్నిటినీ పునరుద్ధరిస్తామన్నారు. అత్యధిక జనసాంధ్రత ఉన్నఈ ప్రాంతంలో అంబీర్‌చెరువును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి.. ఆహ్లాదకరంగా మార్చుతామన్నారు. ఈ చెరువు పునరుద్ధరణ పనులను స్థానిక ఎమ్మెల్యే అరెకపూడి గాంధీగారితో కలిసి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ శుక్రవారం భూమి పూజ చేసి ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి సూచనల మేరకు చెరువు చెంతన జమ్మిచెట్టును కూడా నాటి ఈ చెరువు పునరుద్ధరణ పనులకు హైడ్రా కమిషనర్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వాస్తవానికి ఈ చెరువు విస్తీర్ణం 162 ఎకరాలు కాగా.. ప్రస్తుతం 121.2 ఎకరాలకే పరిమితమైందన్నారు. అవకాశం ఉన్న మేరకు ఆక్రమణలు తొలగించి దీనిని 135.8 ఎకరాలకు విస్తరిస్తున్నామన్నారు. చెరువు చుట్టూ బండ్ ఏర్పాటుతో పాటు.. వాకింగ్ ట్రాక్‌లు, పిల్లల ప్లే ఏరియాలు, ఓపెన్ జిమ్‌లు, చెరువు చెంతకు వచ్చి సేదదీరే విధంగా కూర్చొనే వెసులుబాటు కల్పిస్తూ గజబోలు నిర్మిస్తామన్నారు. చెరువు మధ్య ఉన్న కొండల చెంత సాహస క్రీడలకు ఆస్కారం కల్పిస్తూనే.. బోటింగ్ జెట్టీలను ఏర్పాటు చేసి బోటు షికారును, వాటర్ స్పోర్ట్స్ అందుబాటులోకి తెస్తామన్నారు. గుజరాత్ రాజధాని అహ్మదాబాద్‌లోని కంకారియా లేక్ కార్నివాల మాదిరి ప్రగతినగర్‌లోని అంబీర్ చెరువు ఫెస్టివల్‌ను కూడా నిర్వహించుకునేలా ఏర్పాట్లు



చేస్తామని చెప్పారు.

పర్యాటకంగా.. పర్యావరణ హితంగా..

ఎటు చూసినా నివాస ప్రాంతాలు.. అత్యధిక జనాభా నివసిస్తున్న ఈ ప్రాంతంలో అంబీర్ చెరువును పర్యావరణహితంగా.. పర్యాటకంగా తీర్చిదిద్దుతామని హైడ్రా కమిషనర్ చెప్పారు. చెరువుకు ఉండాల్సిన అన్ని సహజలక్షణాలను పునరుద్ధరించి ఈ ప్రాంతంలో వరద ముప్పు లేకుండా చేయడంతో పాటు.. భూగర్భ జలాలు పెంపొందించే విధంగా చెరువును అభివృద్ధి చేస్తామన్నారు. 10.23 చదరపు కిలోమీటర్ల నుంచి పెద్దమొత్తంలో వరద వచ్చే ఈ చెరువకున్న 6 ఇన్‌లెట్లను అభివృద్ధి చేసి.. వర్షపు నీరు నేరుగా చెరువులో కలిసేలా చర్యలు తీసుకుంటామన్నారు. చెరువులో నాలుగైదు మీటర్ల మేర పేరుకుపోయిన ప్లాస్టిక్, చెత్తను తొలగించి దుర్గంధాన్ని పారదోలుతామన్నారు. చెరువు మధ్యలో ఉన్న రహదారిని కూడా విస్తరించి.. అక్కడ ప్రజలు సులభంగా రోడ్డు దాటేందుకు వీలుగా స్కై వాక్ వంతెనను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రగతినగర్‌కు వెళ్లే రహదారికి ఇరువైపులా ఉన్న చెరువును ముందుగా ఒకవైపు అభివృద్ధి చేసి.. తర్వాత మరో వైపు చేస్తామన్నారు. దీంతో ఇక్కడ చెరువులో నీరు నీటిని పూర్తిగా తొలగించకుండా.. చర్యలు తీసుకుంటామన్నారు. చెరువు పరిసర ప్రాంతాల రూపురేఖలు మారనున్నట్టు వెల్లడించారు. తమ్మిడికుంట చెరువును మించి దీనిని అభివృద్ధి చేసి స్థానిక ప్రజలకు బహుమతిగా అందివ్వనున్నామన్నారు.

హైడ్రాకు అందరి సహకారం..: ఎమ్మెల్యే

గొలుసుకట్టు చెరువులను పునరుద్ధరించి వర్షాకాలం వరదలు, వేసవికాలం నీటి ఎద్దడి లేని నగరంగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి శ్రీ రేవంత్‌రెడ్డి ఆశయాల మేరకు హైడ్రా పని చేస్తోందని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా.. వాటిని సామరస్యంగా పరిష్కరించి ముందుకు వెళ్తున్న హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తీరు ప్రశంసనీయమని పేర్కొన్నారు. హైడ్రాను ఆదిలో వ్యతిరేకించిన వారూ కూడా ఇప్పుడు అభినందిస్తున్నారన్నారు. చెరువుల్లో పూడికను మొత్తం తొలగించి.. ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టిస్తున్న తీరును గమనించిన ప్రజలు ఇప్పుడు హైడ్రాకు అండగా నిలబడుతున్నారని అన్నారు. నగరంలోని చెరువులను కేవలం నీటి వనరులుగానే కాకుండా పర్యావరణ పరిరక్షణకు, నగర సుందరీకరణకు దోహదపడే ప్రకృతి కేంద్రాలుగా హైడ్రా తీర్చిదిద్దుతోందని కితాబిచ్చారు. హైడ్రా అడిషనల్ కమిషనర్ డి. ఆనంద్‌కుమార్ ఏసీపీ పి. తిరుమల్ చెరువు పునరుద్ధరణ పనులు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. చెరువు అభివృద్ధి ప్రణాళికు సంబంధించిన వివరాలను డీపీఆర్‌ను రూపొందించిన విమోస్ టెక్నోక్రాట్స్ లిమిటెడ్ డైరెక్టర్ యూనస్ పర్వేజ్ ఈ సందర్భంగా అధికారులకు వివరించారు.

దేవరకొండ శివారులో భారీగా నల్ల బెల్లం పొడి, పటిక, నాటు సారాయి పట్టివేత --

ఒకరి అరెస్టు, మారుతి కారు సీజ్

హైదరాబాద్ నవంబర్ 20 జన తెలంగాణ

నల్గొండ జిల్లా (దేవరకొండ): నాటు సారాయి (గుడుంబా) మరియు దాని తయారీకి ఉపయోగించే ముడిసరుకుల అక్రమ రవాణాపై ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ స్టేట్ టాస్క్ ఫోర్స్ (ఖుఖీ) ఉక్కుపాదం మోపింది. శుక్రవారం (20-11-2026) ఉదయం 9:30 గంటల సమయంలో నల్గొండ జిల్లా, దేవరకొండ పట్టణ శివారులోని మల్లాపూర్ రోడ్ (పోలీస్ స్టేషన్ దగ్గర) వద్ద ఖుఖీ బృందం నిర్వహించిన వాహన తనిఖీలలో రెండు కేసులు నమోదు అయ్యాయి. భారీ మొత్తంలో నల్ల బెల్లం పొడి, పటిక మరియు నాటు సారాయి పట్టుబడ్డాయి.

విశ్వసనీయ సమాచారం మేరకు హైదరాబాద్ ఖుఖీ ఎక్సైజ్ సూపర్ ఇంటెండెంట్ విష్ణుమూర్తి గారి పర్యవేక్షణలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ (ఖుఇజు×) ఎస్. రమేష్ వారి సిబ్బంది దేవరకొండ పట్టణ శివారులో వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా వస్తున్న హీూ=ఖు× 800 (రిజిస్ట్రేషన్ నం. ఖూ11జ7999) కారును ఆపి తనిఖీ చేయగా, ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా తరలిస్తున్న సొత్తు బయటపడింది.

స్వాధీనం చేసుకున్న సొత్తు వివరాలు:

లి నల్ల బెల్లం పొడి: 1,140 కిలోలు (38 బస్తాలు)

లి పటిక (ఖూశ్రీబఎ): 80 కిలోలు (2 బస్తాలు)

లి నాటు సారాయి (గుడుంబా): 10 లీటర్లు (1 ప్లాస్టిక్ క్యాన్)

లి200 లీటర్ల బెల్లం పానకం చేయబడింది

లి వాహనం: మారుతి 800 కారు (ఖూ11జ7999)

నిందితుడి వివరాలు:

కారును నడుపుతున్న రమావత్ నరేష్ (32), తండ్రి: బాలు, నివాసం: మైనంపల్లి గ్రామం, దేవరకొండ మండలం, నల్గొండ జిల్లాను అధికారులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు ఈ సరుకును అక్రమంగా కొనుగోలు చేసి, స్థానికంగా గుడుంబా తయారీదారులకు మరియు వినియోగదారులకు అధిక ధరకు విక్రయిస్తున్నట్లు అంగీకరించాడు.

పంచనామా నిర్వహించి నిందితుడిని అరెస్టు చేసిన ఖుఖీ అధికారులు, స్వాధీనం చేసుకున్న సొత్తు మరియు మారుతి 800 కారును తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం దేవరకొండ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ అధికారులకు అప్పగించారు. అక్రమ మద్యం, నాటు సారాయి తయారీ మరియు రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు.

రెండోసారి మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమితులైన రాజనోళ్ల లక్ష్మీకి బండి రమేష్ అభినందనలు



కూకట్పల్లి నవంబర్ 20 జన తెలంగాణ

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా రెండోసారి నియమితులైన రాజనోళ్ల లక్ష్మీ ఈరోజు కూకట్‌పల్లిలోని హేమ దుర్గా భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఖూజజ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా బండి రమేష్ గారికి శాలువా కప్పి సత్కరించి, కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ గారు రాజనోళ్ల లక్ష్మీ గారికి రెండోసారి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టినందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. మహిళా కాంగ్రెస్ బలోపేతానికి ఆమె మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంధ్య, రమాదేవి, కృష్ణవేణి, సరోజ, రజిని, రాజేశ్వరి, అపర్ణ, జయలక్ష్మి, జోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఓఆర్ఆర్ (ఖ==) వెంబడి రహదారి భద్రత, పచ్చదనం నిర్వహణను మెరుగుపరిచేందుకు అధునాతన స్ప్రింక్లర్ నీటిపారుదల వ్యవస్థను ప్రవేశపెట్టిన హెచ్ఎండీఏ అర్బన్ ఫారెస్ట్రీ విభాగం

హైదరాబాద్ నవంబర్ 20 జన తెలంగాణ



ఔటర్ రింగ్ రోడ్ (ఖ==) వెంబడి పచ్చదనం నిర్వహణను మరింత మెరుగుపరచడంతో పాటు రహదారి భద్రతను పెంపొందించేందుకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎవీణూ) వినూత్న చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ప్రయోగాత్మకంగా అధునాతన స్ప్రింక్లర్ నీటిపారుదల వ్యవస్థను ఏర్పాటు చేసింది.

తొలి విడతలో భాగంగా ఓఆర్ఆర్‌లో కిలోమీటర్ 119 నుంచి 121 వరకు ఈ స్ప్రింక్లర్ నీటిపారుదల వ్యవస్థను ఏర్పాటు చేశారు. వ్యూహాత్మకంగా అమర్చిన స్ప్రింక్లర్ల ద్వారా రహదారి పక్కన ఉన్న మొక్కలు, గ్రీన్ బెల్ట్‌లు, సుందరీకరించిన ప్రాంతాలకు సమర్థవంతంగా నీటిని అందించే సదుపాయం ఈ వ్యవస్థ ద్వారా కలుగుతుంది.

ఓఆర్ఆర్‌పై మొక్కలకు నీరు అందించేందుకు క్రమం తప్పకుండా వాటర్ ట్యాంకర్ల రాకపోకల అవసరాన్ని పూర్తిగా నివారించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యాల్లో ఒకటి. తద్వారా ట్రాఫిక్‌కు కలిగే అంతరాయాలను తగ్గించడంతో పాటు రోడ్డు ప్రమాదాల ముప్పును కూడా గణనీయంగా తగ్గించవచ్చు. అంతేకాకుండా నీటి వినియోగ సామర్థ్యం మెరుగుపడటంతో పాటు మానవ వనరుల అవసరం, నిర్వహణ వ్యయాలు కూడా తగ్గుతాయి.

కొత్తగా ఏర్పాటు చేసిన ఈ వ్యవస్థ పనితీరు, సామర్థ్యాన్ని అంచనా వేసేందుకు 10 రోజుల పాటు పర్యవేక్షించనున్నారు. ఫలితాలు సంతృప్తికరంగా ఉంటే, ఓఆర్ఆర్‌లోని ఇతర ప్రాంతాలకు కూడా దశలవారీగా ఈ స్ప్రింక్లర్ నీటిపారుదల వ్యవస్థను విస్తరించాలని హెచ్ఎండీఏ ప్రతిపాదిస్తోంది.

ఆధునిక నీటిపారుదల సాంకేతికతలను అందిపుచ్చుకోవడం, రహదారి భద్రతను మెరుగుపరచడం, నీటి సంరక్షణకు ప్రాధాన్యతనివ్వడం, ఔటర్ రింగ్ రోడ్ వెంబడి పచ్చదనాన్ని సుస్థిరంగా నిర్వహించడం పట్ల హెచ్ఎండీఏకు ఉన్న నిబద్ధతకు ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలుస్తుంది.

జీహెచ్ఎంసీ -- ఎంఎస్‌యూ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో వ్యాధుల నిఘా వ్యవస్థను బలోపేతం చేసేందుకు రెండు రోజుల ప్రైవేట్ రంగ భాగస్వామ్య వర్క్‌షాప్

హైదరాబాద్, నవంబర్ 20, జన తెలంగాణ

హైదరాబాద్‌లో వ్యాధుల నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) తన మెట్రోపాలిటన్ సర్వైలెన్స్ యూనిట్ (ఎంఎస్‌యూ) ద్వారా, నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (ఎన్‌సీడీసీ) సహకారంతో, ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ (ఐడీఎస్‌పీ) పరిధిలో రెండు రోజుల ప్రైవేట్ రంగ భాగస్వామ్య వర్క్‌షాప్‌ను నిర్వహించింది. నవంబర్ 19, 20 తేదీలలో బంజారాహిల్స్‌లోని హయత్ ప్లేస్‌లో ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్‌ఫామ్ (ఐహెచ్ఐపీ) ద్వారా వ్యాధుల నిఘా వ్యవస్థను బలోపేతం చేయడంపై ఈ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌ను జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, ఐఏఎస్ ప్రారంభించారు. వ్యాధుల నిఘా వ్యవస్థను పటిష్టం చేయడంలో ప్రైవేట్ వైద్య సంస్థలు చురుకుగా భాగస్వాములు కావాలని ఆయన పేర్కొన్నారు. వ్యాధుల సమాచారాన్ని సకాలంలో నివేదించడం, వ్యాధుల వ్యాప్తిని ముందుగానే గుర్తించడం, ప్రజారోగ్య పరిరక్షణకు తక్షణ చర్యలు చేపట్టడం ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీడీసీ ఐడీఎస్‌పీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ శుభాంగి కుల్సాంగే, ఆర్ఓహెచ్ఎఫ్‌డబ్ల్యూ సీనియర్ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్ కుమార్, జీహెచ్ఎంసీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ అమర్ సింగ్ నాయక్, సీడీసీకి చెందిన డాక్టర్ రవీందర్ పాల్ సింగ్ పాల్గొన్నారు. అలాగే ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ), తెలంగాణ హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ (థానా), ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ మెడికల్ మైక్రోబయాలజిస్ట్స్ (ఐఏఎంఎం), ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ (ఐఏపీ) ప్రతినిధులు, ప్రైవేట్ ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ ల్యాబొరేటరీలు, ప్రైవేట్ వైద్య కళాశాలల ప్రతినిధులు పాల్గొన్నారు. మొదటి రోజు (నవంబర్ 19): వృత్తిపరమైన వైద్య సంఘాలు, ప్రైవేట్ ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ ల్యాబొరేటరీల ప్రతినిధులతో గ్రూప్ చర్చలు నిర్వహించారు. వ్యాధుల నివేదికల సమర్పణలో ఎదురవుతున్న సాంకేతిక, కార్యాచరణపరమైన సమస్యలు, సంస్థాగత నివేదికల వ్యవస్థను బలోపేతం చేయడం, ఐహెచ్ఐపీ నివేదికల నిబంధనలను సమర్థవంతంగా అమలు చేయడంపై చర్చించారు. రెండో రోజు (నవంబర్ 20): ప్రైవేట్ వైద్య కళాశాలల అధ్యాపకులు, ప్రతినిధులకు ఐడీఎస్‌పీ-- ఐహెచ్ఐపీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ప్రైవేట్ రంగ భాగస్వామ్యం ప్రాధాన్యత, ఎంఎస్‌యూ పాత్ర, ఐహెచ్ఐపీ ద్వారా నివేదికల సమర్పణ విధానాలపై వివరించారు. ఈ వర్క్‌షాప్‌లో సాంకేతిక భాగస్వాములైన వైఆర్‌జీ కేర్, జెపిగో, షేర్ ఇండియా సంస్థలు కూడా పాల్గొని వ్యాధుల నిఘా కార్యక్రమాలను బలోపేతం చేసేందుకు సాంకేతిక సహకారం అందించాయి. సకాలంలో, క్రమం తప్పకుండా వ్యాధుల సమాచారాన్ని నివేదించడం, సమాచార నాణ్యతను మెరుగుపరచడం, ప్రజారోగ్య అధికారులతో సమన్వయాన్ని పెంపొందించడం ద్వారా వ్యాధుల నిఘా వ్యవస్థలో ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు ఈ వర్క్‌షాప్ ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలిచింది.

నూతన చేయూత పింఛన్ల పంపిణీ, ఎల్‌నినో ప్రభావంపై సమీక్షా సమావేశంలో పాల్గొన్న: ఎంపీ చామల



హైదరాబాద్ నవంబర్ 20 జన తెలంగాణ

శాలిగౌరారంలో నిర్వహించిన నూతన చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ మరియు ఎల్‌నినో (జుశ్రీ చీఅశీ) ప్రభావంపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు హాజరయ్యారు. ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. నూతన చేయూత పింఛన్ల మంజూరు ద్వారా నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని పేర్కొన్నారు. అలాగే, ఎల్‌నినో ప్రభావం వల్ల రాబోయే రోజుల్లో నీటి ఎద్దడి మరియు వ్యవసాయ రంగంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో నల్గొండ జిల్లా కలెక్టర్ శ్రీ బడుగు చంద్రశేఖర్ గారు పాల్గొని, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు మరియు ఎల్‌నినో పరిస్థితులపై అధికారులతో సమీక్షించారు. అనంతరం లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో నల్లగొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, శాలిగౌరారం మండల స్పెషల్ అధికారి రమాదేవి, ఎంపీడీవో (వీూణూ) రమేష్, ఎమ్మార్వో (వీ=ూ) మాధవరావు, మండల స్థాయి అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఈనెల 23న నితిన్ నబిన్ కరీంనగర్ రాక

"ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం- అరాచకత్వాన్ని పాతరేద్దాం" పేరిట కరీంనగర్ లో నిర్వహించే
మహా పాదయాత్రకు హాజరుకానున్న నితిన్ నబిన్
నితిన్ నబిన్ తోపాటు పాదయాత్రలో పాల్గొననున్న రామచంద్రరావు, బండి సంజయ్, సునీల్ బన్సల్ సహా పలువురు నేతలు
మధ్యాహ్నం 12 గంటలకు 'మహా పాదయాత్ర' షురూ...
మహాపాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు

హైదరాబాదు నవంబర్ 20 జన తెలంగాణ



భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ ఈనెల 23న కరీంనగర్ కు వస్తున్నారు. 'సర్' పేరిట రాజ్యాంగ సంస్థలపై ఇండీ కూటమి పేరుతో విపక్షాలు చేస్తున్న దుష్ప్రచారం చేస్తున్న నేపథ్యంలో ప్రజలకు వాస్తవాలు వివరించేందుకు "ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం -- అరాచకత్వాన్ని పాతరేద్దాం" పేరిట కరీంనగర్ లో నిర్వహించే మహా పాదయాత్రలో పాల్గొంటారు. అందులో భాగంగా ఈనెల 23న ఉదయం 11 గంటలకు హైదరాబాద్ కు చేరుకుంటారు. అక్కడి నుండి ప్రత్యేక హెలికాప్టర్ లో మధ్యాహ్నం 12 గంటలకు కరీంనగర్ కలెక్టరేట్ 'హెలిప్యాడ్' వద్దకు వస్తారు. నేరుగా కరీంనగర్ వైశ్యా భవన్ వద్దకు వెళ్లి "మహా పాదయాత్ర"లో పాల్గొంటారు. కరీంనగర్ వైశ్యా భవన్ నుండి టవర్ సర్కిల్, శాస్త్రీరోడ్ మీదుగా కమాన్ దాకా దాదాపు 2 కి.మీల మేరకు "మహా పాదయాత్ర" కొనసాగనునుంది.

నితిన్ నబిన్ గారితోపాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పార్టీ రాష్ట్ర ఇంఛార్జీ సునీల్ బన్సల్ సహ ఇంఛార్జీలు రేఖా శర్మ, అభయ్ పాటిల్ తదితరులు ఈ మహాపాద యాత్రలో పాల్గొంటారు. ఈ మహా పాదయాత్రకు భారీ ఎత్తున పార్టీ కార్యకర్తలు, ప్రజాస్వామ్యవాదులంతా హాజరై రాజ్యాంగ బద్ధ సంస్థలపై ఇండీ కూటమి నేతలు చేస్తున్న దుష్ప్రచారానికి వ్యతిరేకంగా గళమెత్తాలని బీజేపీ తెలంగాణ శాఖ పక్షాన పిలుపునిస్తున్నాం.

టీజీఎస్ ఆర్టీసీ హైదరాబాద్ జోన్‌లో 63 మంది సిబ్బందికి పదోన్నతులు.

వివిధ హోదాల్లో ఉద్యోగులకు ఉన్నత అవకాశాలు.

హైదరాబాద్ నవంబర్ 20 జనతెలంగాణ

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ు+ూ=ుజ) హైదరాబాద్ జోన్ పరిధిలో ఉద్యోగుల పదోన్నతుల ప్రక్రియలో భాగంగా మొత్తం 63 మంది ఉద్యోగులకు వివిధ ఉన్నత హోదాల్లో పదోన్నతులు కల్పిస్తూ హైదరాబాద్ జోన్ ఈడీ ఖుశ్రో షా ఖాన్ ఉత్తర్వులు జారీ చేశారు.

పదోన్నతుల వివరాలు :

1. జూనియర్ అసిస్టెంట్ (ఫైనాన్స్) -- 28 మంది.

పదోన్నతి పొందిన వారిలో

23 మంది కండక్టర్లు

3 మంది డ్రైవర్లు

2 మంది ఆఫీసర్లు (=జం)

2. జూనియర్ అసిస్టెంట్ (పర్సనల్) -- 27 మంది.

పదోన్నతి పొందినవారిలో

27 మంది కండక్టర్లు.

ఈ పదోన్నతుల కోసం 25-05-2025న నిర్వహించిన డిపార్ట్‌మెంటల్ రాత పరీక్షతో పాటు, 27-07-2025న నిర్వహించిన కంప్యూటర్ స్కిల్ టెస్ట్‌లో అభ్యర్థులు అర్హత సాధించారు.

3. డిప్యూటీ సూపరింటెండెంట్ (ట్రాఫిక్) -- 8 మంది.

పదోన్నతి పొందిన వారిడిపో కంట్రోలర్లు (ణజం), ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు (ుు×-×××), ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు (ుు×ం) నుంచి మొత్తం 8 మందికి డిప్యూటీ సూపరింటెండెంట్ (ట్రాఫిక్) హోదాలో పదోన్నతులు కల్పించారు.

ఈ సందర్భంగా టీజీఎస్ ఆర్టీసీ వీసీ అండ్ ఎండీ డాక్టర్ అనిల్ కుమార్ పదోన్నతులు పొందిన ఉద్యోగులకు అభినందనలు తెలియజేస్తూ, వారు మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి సంస్థ ప్రతిష్టను పెంపొందించడంతో పాటు ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

టీజీఎస్ ఆర్టీసీ హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఖుశ్రో షా ఖాన్ మాట్లాడుతూ, పదోన్నతులు పొందిన ఉద్యోగులందరికీ అభినందనలు తెలిపారు. కొత్త బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని సూచించారు. ఉద్యోగుల ప్రతిభ, అర్హతలకు తగిన గుర్తింపునిస్తూ పదోన్నతులు కల్పించడం ద్వారా సిబ్బందిలో మరింత ఉత్సాహం, పని పట్ల నిబద్ధత పెరుగుతాయని ఈడీ ఖుశ్రో షా ఖాన్ పేర్కొన్నారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శనివారం నవంబర్ 21, 2026

గ్రామీణ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రాధాన్యత నిర్ణయించేందుకు డిజిటల్ సాధనం

జనాభా, రహదారి అనుసంధానం, అవసరమైన సేవలకు చేరువ ఆధారంగా గ్రామీణ రహదారులను పోల్చే సాంకేతిక వ్యవస్థ

హైదరాబాద్, నవంబర్ 20, జన తెలంగాణ





గ్రామీణ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టుల ప్రణాళిక, ప్రాధాన్యత క్రమాన్ని మరింత మెరుగుపరిచేందుకు రూపొందించిన వినూత్న డిజిటల్ నిర్ణయ సహాయక సాధనాన్ని హైదరాబాద్‌లో జరుగుతున్న 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ (×=జ) వార్షిక సమావేశంలో ప్రదర్శించారు. ఈ సమావేశం 2026 నవంబర్ 19 నుంచి 22 వరకు నిర్వహిస్తున్నారు.

"గ్రామీణ రహదారుల అప్‌గ్రేడేషన్‌కు ప్రాధాన్యత నిర్ణయించే నిర్ణయ సహాయక సాధనం అభివృద్ధి" అనే శీర్షికతో ఈ పరిశోధనను మహారాష్ట్రలోని ముంబై సర్దార్ పటేల్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ డా. ప్రశాంత్ పి. నాగ్రాలే, పరిశోధక విద్యార్థి ప్రవీణ్‌కుమార్ ఎస్. ఝుస్త్రోప్ చేపట్టారు. ఈ పరిశోధనా పత్రం జర్నల్ ఆఫ్ ది ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్, 85వ సంపుటి, పార్ట్ 2 (ఏప్రిల్--జూన్ 2026)లో పేపర్ నం. 754గా ప్రచురితమైంది.

పరిమిత ఆర్థిక వనరులు ఉన్నప్పుడు అభివృద్ధి కోసం పోటీపడే అనేక రహదారుల్లో ఏవాటికి ముందుగా ప్రాధాన్యత ఇవ్వాలనే గ్రామీణ మౌలిక సదుపాయాల రంగంలోని కీలక సమస్యకు ఈ అధ్యయనం పరిష్కారం చూపుతుంది. సంప్రదాయ పద్ధతుల్లో మాన్యువల్ లెక్కలు, స్ప్రెడ్‌షీట్ ఆధారిత అంచనాలు అవసరమవుతాయి. ఇవి సమయం తీసుకోవడంతో పాటు, అవసరాలకు అనుగుణంగా నవీకరించడం కూడా కష్టతరం.

ఈ సమస్యను పరిష్కరించేందుకు పరిశోధకులు ూూఱ్‌వ డేటాబేస్ ఆధారంగా పనిచేసే ్రూ25 అనే పైథాన్ ఆధారిత నిర్ణయ సహాయక సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేశారు. ఈ సాధనం డేటా సేకరణ, ధ్రువీకరణ, లెక్కలు, రహదారుల ప్రాధాన్యత క్రమ నిర్ధారణ వంటి ప్రక్రియలను ఆటోమేట్ చేస్తుంది. తద్వారా గ్రామీణ రహదారుల ప్రణాళికకు క్రమబద్ధమైన, పారదర్శకమైన విధానాన్ని అందిస్తుంది.

ఈ సాఫ్ట్‌వేర్ రెండు పరస్పరపూరక పద్ధతులను ఉపయోగిస్తుంది. మొదటిది ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన (ూవీ+ూ) కార్యాచరణ మార్గదర్శకాల్లోని యుటిలిటీ వాల్యూ (ఖఎ) పద్ధతి. రెండోది నెట్‌వర్క్ పనితీరు సూచీ (చ్రీ×) పద్ధతి. ఇది జనాభా, రహదారి నెట్‌వర్క్‌లో ప్రయాణ దూరం పెరుగుదల నిష్పత్తి (డిటూర్ రేషియో) వంటి ప్రాప్యతకు సంబంధించిన అంశాలను అంచనా వేస్తుంది.

యుటిలిటీ వాల్యూ పద్ధతి విద్య, ఆరోగ్య సేవలు, పశు వైద్య సేవలు, రవాణా మరియు సమాచార సదుపాయాలు, మార్కెట్లు, పరిపాలనా కేంద్రాలు వంటి అవసరమైన సేవలకు ప్రజలకు ఉన్న ప్రాప్యతను పరిగణనలోకి తీసుకుంటుంది. నెట్‌వర్క్ పనితీరు సూచీ పద్ధతి గ్రామీణ రహదారులు సేవా కేంద్రాలకు చేరుకోవడాన్ని ఎంతవరకు సులభతరం చేస్తున్నాయి, మొత్తం రహదారి నెట్‌వర్క్‌కు ఎలా తోడ్పడుతున్నాయి అనే అంశాలను పరిశీలిస్తుంది.

మహారాష్ట్రలోని థానే జిల్లాలో అంబర్‌నాథ్ బ్లాక్ పరిధిలో ఉన్న 25 గ్రామీణ రహదారి విభాగాలపై ఈ సాఫ్ట్‌వేర్‌ను పరిశోధకులు పరీక్షించారు. ఈ అంచనాకు ్రావీ+ూ భౌగోళిక సమాచార వనరులు, జిల్లా గ్రామీణ రహదారుల ప్రణాళిక, 2011 జనాభా లెక్కలు, క్షేత్రస్థాయి సర్వేలు, ఇతర ద్వితీయ సమాచార వనరులను ఉపయోగించారు.

రెండు ప్రాధాన్యత నిర్ణయ పద్ధతుల మధ్య మంచి స్థాయి అనుసరణ ఉన్నట్లు ఫలితాలు వెల్లడించాయి. స్పియర్‌మన్ ర్యాంక్ సహసంబంధం 0.958గా, కెండల్ టావు 0.853గా నమోదయ్యాయి. ఈ రెండు ఫలితాలూ జూ ద 0.001 స్థాయిలో గణాంకపరంగా ప్రాముఖ్యత కలిగి ఉన్నాయి. ముఖ్యంగా, మొదటి ఐదు ప్రాధాన్యత రహదారుల విషయంలో రెండు పద్ధతులూ ఒకే ఐదు రహదారులను గుర్తించాయి; అయితే వాటి క్రమంలో మాత్రం తేడా ఉంది.

సాఫ్ట్‌వేర్ ద్వారా వచ్చిన ఫలితాలను మాన్యువల్ లెక్కలతో కూడా పోల్చి పరిశీలించారు. ఆటోమేషన్ వల్ల ప్రాధాన్యత నిర్ణయ ప్రక్రియ మరింత స్థిరంగా, ఒకే విధంగా పునరావృతం చేయగలిగేలా మారుతుందని ఈ పరిశీలన సూచించింది.

గ్రామీణ రహదారుల అభివృద్ధి సంస్థలు మెరుగుదల అవసరమైన రహదారులను గుర్తించడానికి, పోటీపడుతున్న ప్రాజెక్టులను పోల్చడానికి, ప్రాథమిక బడ్జెట్ ప్రాధాన్యతలను రూపొందించడానికి ఈ సాధనం ఉపయోగపడుతుంది. యుటిలిటీ వాల్యూ పద్ధతి వివిధ సేవలకు ఉన్న ప్రాప్యతను విస్తృతంగా అంచనా వేస్తే, నెట్‌వర్క్ పనితీరు సూచీ జనాభా మరియు రహదారి నెట్‌వర్క్ సమాచారాన్ని ఆధారంగా చేసుకుని ప్రత్యామ్నాయ అంచనాను అందిస్తుంది.

అయితే, ఈ సాఫ్ట్‌వేర్ ప్రాథమిక ప్రణాళిక, నిర్ణయాలకు సహాయపడటానికే ఉద్దేశించబడిందని పరిశోధకులు స్పష్టం చేశారు. ఇది సమగ్ర ఇంజినీరింగ్ పరిశీలనలకు ప్రత్యామ్నాయం కాదు. తుది ప్రాజెక్టుల ఎంపికలో రహదారి ప్రస్తుత స్థితి, ట్రాఫిక్, డ్రైనేజీ, రహదారి భద్రత, వ్యయం, అమలు సాధ్యత వంటి అంశాలను కూడా తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాల్సి్రూ25 సాఫ్ట్‌వేర్‌కు కాపీరైట్ నమోదు (ూఔ-20376/2025) లభించింది. ఈ పరిశోధనకు సంబంధించిన ఇతర అధ్యయనాలు జోర్డాన్ జర్నల్ ఆఫ్ సివిల్ ఇంజినీరింగ్‌లో ప్రచురణకు ఆమోదం పొందడంతో పాటు, అంతర్జాతీయ సదస్సుల్లో ప్రదర్శనకు కూడా ఎంపికయ్యాయి.

గ్రామీణ రహదారుల అభివృద్ధి ప్రణాళికను మరింత క్రమబద్ధంగా, పారదర్శకంగా, సమర్థవంతంగా మార్చడంలో డిజిటల్ సాంకేతికత, డేటా ఆధారిత పద్ధతులు కీలక పాత్ర పోషించగలవని ఈ అధ్యయనం స్పష్టం చేస్తోంది. తద్వారా మౌలిక సదుపాయాల పెట్టుబడులపై మెరుగైన, సమాచార ఆధారిత నిర్ణయాలు తీసుకోవడానికి వీలవుతుంది.గ్రామీణ రహదారి అనుసంధానంతో సమాజంలో విప్లవాత్మక మార్పులు

భారతదేశంతో నాలుగు దశాబ్దాల భాగస్వామ్యాన్ని వివరించిన ఆసియా అభివృద్ధి బ్యాంక్

పరిచయం

భారతదేశంతో నాలుగు దశాబ్దాల భాగస్వామ్యం ద్వారా గ్రామీణ మౌలిక సదుపాయాల బలోపేతంలో ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ూణదీ) కీలక పాత్ర పోషించింది. హైదరాబాద్‌లో జరిగిన 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ వార్షిక సమావేశంలో ూణదీ ట్రాన్స్‌పోర్ట్ స్పెషలిస్ట్ శివరాజు దొడ్ల సమర్పించిన ప్రజెంటేషన్‌లో, మెరుగైన గ్రామీణ రహదారి అనుసంధానం, వినూత్న రహదారి రూపకల్పన, సంస్థాగత బలోపేతం గ్రామీణ సమాజాల్లో తీసుకొచ్చిన మార్పులను వివరించారు.

1966లో స్థాపించబడిన ూణదీ, 1986లో భారతదేశంలో తన కార్యకలాపాలను ప్రారంభించింది. గత నాలుగు దశాబ్దాల్లో భారతదేశంలోని 24 రాష్ట్రాలు, పలు ప్రధాన జాతీయ కార్యక్రమాల అభివృద్ధికి సుమారు 63 బిలియన్ అమెరికన్ డాలర్ల సార్వభౌమ ఆర్థిక సహాయాన్ని అందించింది.

ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన (ూవీ+ూ)కు ూణదీ సహకారం

2003 నుంచి ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన (ూవీ+ూ) కింద ూణదీ మొత్తం 2.31 బిలియన్ అమెరికన్ డాలర్ల విలువైన ఏడు రుణాలను అందించింది. ఈ సహకారంతో అస్సాం, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో సుమారు 44,970 కిలోమీటర్ల అన్ని కాలాల్లో ప్రయాణించగల గ్రామీణ రహదారుల అభివృద్ధికి తోడ్పాటు లభించింది.

ఈ పెట్టుబడులు గ్రామీణ రహదారి అనుసంధానాన్ని మెరుగుపరచడంతో పాటు, రహదారి ఆస్తుల నిర్వహణ, ప్రాజెక్టుల అమలు సామర్థ్యం, వాతావరణ మార్పుల ప్రభావాలను తట్టుకునే రహదారుల సామర్థ్యాన్ని బలోపేతం చేశాయి.

రహదారి రూపకల్పన, నిర్మాణంలో నూతన ఆవిష్కరణలు

క్షేత్రస్థాయి పర్యటనలు, స్థానిక ప్రజలతో సంప్రదింపుల ద్వారా గ్రామీణ రహదారుల ప్రణాళికలో ప్రజల భాగస్వామ్యాన్ని ూణదీ ప్రోత్సహించింది. దీనివల్ల స్థానిక అవసరాలు, ప్రభావితమయ్యే సమాజాలు, బలహీన వర్గాలను గుర్తించడానికి వీలైంది.

ప్రామాణిక వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక (ణూ=) నమూనాల వల్ల ప్రాజెక్టుల ప్రణాళిక, సమాచార నమోదు మరింత మెరుగుపడ్డాయి. జనాభా, రహదారి అనుసంధాన అవసరాలు, పాఠశాలలు, అంగన్‌వాడీలు, ఆరోగ్య కేంద్రాలు, పంచాయతీ భవనాలు వంటి కీలక సదుపాయాలకు చేరువ ఆధారంగా రహదారుల ఎంపికకు ప్రాధాన్యత ఇచ్చారు.

అధిక ఉష్ణోగ్రతలకు అనువైన బిటుమెన్ వినియోగం, వరదల నివారణ చర్యలు, మెరుగైన నిర్వహణ ప్రణాళిక వంటి వాతావరణ అనుకూల చర్యలను కూడా అమలు చేశారు. ఇవి రహదారుల మన్నిక, స్థిరత్వాన్ని పెంపొందించేందుకు దోహదపడ్డాయి.

సంస్థాగత బలోపేతం, సామర్థ్య అభివృద్ధి

డిజిటల్ పర్యవేక్షణ, పారదర్శక కొనుగోలు విధానాలు, వికేంద్రీకృత ప్రణాళిక ద్వారా సంస్థాగత వ్యవస్థల మెరుగుదలకు ూణదీ సహకరించింది. ఆన్‌లైన్ మానిటరింగ్, మేనేజ్‌మెంట్ అండ్ అకౌంటింగ్ సిస్టమ్ (ూవీహీూూ) ప్రాజెక్టుల పర్యవేక్షణ, నివేదికల సమర్పణను మెరుగుపరుస్తోంది.

సామాజిక, పర్యావరణ పరిరక్షణ చర్యలు, లింగ సమానత్వానికి సంబంధించిన కార్యక్రమాలు, నిరంతర సామర్థ్య అభివృద్ధి శిక్షణలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారు.

గ్రామీణ అనుసంధాన శిక్షణ, పరిశోధనా కేంద్రాలు (=జు=జం), గ్రామీణ రహదారి నెట్‌వర్క్ నిర్వహణ విభాగాలు (==చీవీఖం) ఏర్పాటు చేయడం ద్వారా సాంకేతిక నైపుణ్యం, పరిశోధన, శిక్షణ, రహదారి నిర్వహణ, ఆస్తుల నిర్వహణ మరింత బలోపేతమయ్యాయి.

సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు

మెరుగైన గ్రామీణ రహదారుల వల్ల సుమారు 11,195 ఆవాస ప్రాంతాలకు చెందిన కోటి మందికి పైగా ప్రజలు ప్రయోజనం పొందారు. విద్య, వైద్యం, మార్కెట్లు, ఉపాధి అవకాశాలకు చేరువ మెరుగుపడటంతో పాటు స్థానిక ఆర్థికాభివృద్ధి, పేదరిక నిర్మూలనకు తోడ్పాటు లభించింది.

సమాజంపై ప్రభావం -- కొన్ని ఉదాహరణలు

భోపాల్‌లో మెరుగైన రహదారుల కారణంగా ఒక్కొక్కటి 1,500 మందికి పైగా విద్యార్థులకు సేవలందించే రెండు ప్రైవేట్ పాఠశాలలు, దాదాపు 3,000 కుటుంబాలకు వసతి కల్పించే 30 కొత్త నివాస కాలనీల అభివృద్ధికి తోడ్పాటు లభించింది.

అస్సాంలో గతంలో సైకిల్‌పై పరిమిత పరిమాణంలో కూరగాయలను మార్కెట్‌కు తీసుకెళ్లిన ఒక మహిళా వ్యాపారి, ఇప్పుడు ఈ-రిక్షా సహాయంతో ఎక్కువ సరుకును మార్కెట్‌కు తరలించగలుగుతున్నారు.

ఛత్తీస్‌గఢ్‌లో రహదారులు మెరుగుపడటంతో బాలికల పాఠశాల ప్రయాణ సమయం దాదాపు గంట నుంచి 25--30 నిమిషాలకు తగ్గింది.

పశ్చిమ బెంగాల్‌లో మెరుగైన రహదారి అనుసంధానం వల్ల ఆరోగ్య సేవలకు చేరుకోవడం సులభమైంది. మరిన్ని ఆవాస ప్రాంతాలకు వైద్య సేవలు విస్తరించాయి.

దీర్ఘకాలిక ప్రభావం, సుస్థిర అభివృద్ధి

గ్రామీణ రహదారి అనుసంధానం ఆర్థిక వృద్ధి, మెరుగైన రవాణా సౌకర్యాలు, విద్యలో హాజరు పెరుగుదల, వైద్య సేవలకు మెరుగైన ప్రాప్యతకు దోహదపడింది. ఇంటి వద్ద జరిగే ప్రసవాలు 30 శాతం తగ్గగా, టీకాల పంపిణీ/వినియోగ రేటు 15 శాతం పెరిగినట్లు ప్రజెంటేషన్‌లో పేర్కొన్నారు.

శాస్త్రీయ ప్రణాళిక, ఆధునిక నిర్మాణ సాంకేతికతలు, వాతావరణాన్ని తట్టుకునే రూపకల్పన, మెరుగైన రహదారి భద్రతా చర్యలు మౌలిక సదుపాయాల మన్నికను పెంచి, సామాజిక--ఆర్థిక నష్టాలను తగ్గించేందుకు తోడ్పడ్డాయి.

పాఠాలు, సిఫార్సులు

గ్రామీణ రహదారుల అభివృద్ధి విజయవంతం కావడానికి ఐదు అంశాలు కీలకమని ప్రజెంటేషన్ స్పష్టం చేసింది: ప్రజల భాగస్వామ్యం, సంస్థాగత సామర్థ్య అభివృద్ధి, వాతావరణ మార్పులను తట్టుకునే నిర్మాణం, రహదారి ఆస్తుల సుస్థిర నిర్వహణ, నిరంతర పర్యవేక్షణ.

=జు=జలు, ==చీవీఖలను మరింత బలోపేతం చేయడంతో పాటు, దేశవ్యాప్తంగా ఇతర గ్రామీణ రహదారి అభివృద్ధి ప్రాజెక్టుల్లోనూ ఈ సంస్థాగత నమూనాలను అమలు చేయాలని సూచించింది.

ముగింపు

భారతదేశంతో ూణదీ నాలుగు దశాబ్దాల భాగస్వామ్యం గ్రామీణ రహదారులు కేవలం భౌతిక మౌలిక సదుపాయాలు మాత్రమే కావని నిరూపిస్తోంది. అవి ప్రజలను విద్య, వైద్యం, మార్కెట్లు, ఉపాధి అవకాశాలతో అనుసంధానిస్తూ సమ్మిళిత అభివృద్ధికి మార్గం సుగమం చేస్తున్నాయి. వికసిత భారత్ లక్ష్య సాధనకు కూడా ఈ అనుసంధానం కీలకంగా నిలుస్తోంది.

ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం,

- **జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో అర్హత గల ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలో గల గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరుగుతున్న దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను మండల తహసిల్దార్ వనజా రెడ్డితో కలిసి పరిశీలించి ఇప్పటివరకు అందిన దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. దరఖాస్తు ఫారాన్ని ఎలాంటి తప్పులు లేకుండా పూరించాలని తెలిపారు. ఈ పథకం ద్వారా కుటుంబంలోని 18 నుండి 59 సంవత్సరాల వరకు వయసు ఉన్న వ్యక్తి బీమా వ్యక్తిగా ప్రతిపాదించబడతారని, భీమా పొందే వ్యక్తి స్వయంగా దరఖాస్తుపై సంతకం చేసి, నామిని వివరాలను తెలియపరిచి స్వయంగా అందించాలని తెలిపారు. కౌంటర్లు ఏర్పాటు చేసి, దరఖాస్తులు స్వీకరించి, ఆన్ లైన్ పోర్టల్ లో వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. ఈ పథకం ద్వారా కుటుంబానికి 5 లక్షల రూపాయల జీవిత బీమా వర్తిస్తుందని, దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన అర్జీదారులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జైపూర్ గ్రామంలో ఇప్పటి వరకు 28 దరఖాస్తులు అందాయని తెలిపారు. మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఎస్.సి. వసతి గృహ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు.

అనంతరం భీమారం మండలం మద్దికల్ గ్రామంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి సంబంధించి జరుగుతున్న దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. గ్రామంలో ఇప్పటివరకు 66 దరఖాస్తులు అందాయని, పథకానికి సంబంధించిన దరఖాస్తులను పూర్తి వివరాలతో జాగ్రత్తగా నమోదు చేయాలని, నామినీ వివరాలను లబ్ధిదారుల ఇష్టపూర్వక సమ్మతితోనే నమోదు చేయాలని సూచించారు. నామినీ ఎంపిక విషయంలో సంబంధిత లబ్ధిదారుల నుంచి భౌతికంగా సంతకాలు తీసుకోవాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా ప్రక్రియను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వేయి స్తంభాల ఆలయంలో వైభవంగా లక్ష బిల్వార్చన

- **11 మంది వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు.**
- **భక్తులు 2 వేల మందికి అన్నసంతర్పణ**



చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో కార్తీక మాసం సందర్భంగా శుక్రవారం లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. కార్తీక శుద్ధ ఏకాదశి లక్ష్మీవారాన్ని పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు.నిత్య పూజా కార్యక్రమాల్లో భాగంగా ఉత్తిష్ట గణపతికి కుంకుమ విలేపన అభిషేకం, రుద్రేశ్వర స్వామివారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం మహాలక్ష్మి ఉద్భవించిన లక్ష మారేడు దళాలతో, స్వామివారి మూలమంత్రాలతో రుద్రేశ్వర స్వామివారికి లక్ష నామాలతో ప్రత్యేక బిల్వార్చన చేశారు. 11 మంది వేద పండితుల ఆధ్వర్యంలో చిట్టిరెడ్డి రామ్‌రెడ్డి--లక్ష్మి దంపతుల సౌజన్యంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సుమారు 2 వేల మంది భక్తులకు కార్తీక సమారాధన అన్నసంతర్పణ చేపట్టారు.ఈ సందర్భంగా బిల్వార్చన విశిష్టతను అర్చకులు వివరిస్తూ.. మూడు ఆకులతో కూడిన బిల్వదళం సత్వ, రజో, తమో గుణాలకు, సూర్య, చంద్ర, అగ్ని స్వరూపాలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు.భక్తిశ్రద్ధలతో ఒక్క బిల్వదళాన్ని స్వామివారికి సమర్పించినా పరమేశ్వరుడి అనుగ్రహం లభిస్తుందని, కార్తీక మాసంలో బిల్వార్చన చేయడం వల్ల పాపాలు తొలగి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలుగుతాయని పేర్కొన్నారు. బిల్వదళాలతో శివారాధనకు ప్రత్యేక ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉందని వివరించారు.ఈ వైదిక కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు గంగు ఉపేంద్ర శర్మ, వేద పండితులు మణికంఠ శర్మ, దత్తకుమార్ శర్మ నిర్వహించారు. ఆలయ ఈఓ డి. అనిల్ కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

రేపు ధాత్రి నారాయణ కళ్యాణం

కార్తీక మాస కార్యక్రమాల్లో భాగంగా నవంబర్ 21న చిలుక ద్వాదశి సందర్భంగా ఆలయంలో ధాత్రి నారాయణ కళ్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

ఏడాదిగా మురుగు ప్రవాహం.. గాఢ నిద్రలో అధికార యంత్రాంగం





ఏడాదిగా కంపుకొడుతున్న ఏకలవ్య నగర్..

ప్రజల ఆరోగ్యంతో చెలగాటం..

ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అధికారులు సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు ఏకలవ్య నగర్‌లో వెల్లువెత్తుతున్నాయి. ఏడాది కాలంగా మురుగునీటి సమస్యతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పరిస్థితిలో మార్పు కనిపించడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మల్కాజిగిరి నియోజకవర్గంలోని గౌతమ్ నగర్ డివిజన్ ఏకలవ్య నగర్‌లో ఉప్పలమ్మ ఆలయం సమీపంలో మురుగు కాలువలు మట్టితో నిండిపోవడంతో మురుగునీరు ముందుకు వెళ్లకుండా రోడ్లపై ప్రవహిస్తోంది. ఇళ్ల ముందు నుంచి నిరంతరం మురుగునీరు పారుతుండటంతో పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.

మురుగునీటి నుంచి వెలువడుతున్న దుర్వాసన భరించలేకపోతున్నామని, దోమల బెడదతో చిన్నారులు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటి నుంచి బయటకు రావాలన్నా, ఇంట్లో ప్రశాంతంగా ఉండాలన్నా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోతున్నారు.

ఫిర్యాదులు ఎన్నో.. పరిష్కారం మాత్రం శూన్యం..

సమస్య పరిష్కారం కోసం పలుమార్లు అధికారులను ఆశ్రయించినా శాశ్వత పరిష్కారం లభించడం లేదని బాధితులు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ యాప్‌లో ఫిర్యాదులు చేసినప్పుడు సిబ్బంది వచ్చి తాత్కాలికంగా శుభ్రం చేసి వెళ్లిపోతున్నారని, కాలువల్లో పేరుకుపోయిన మట్టిని పూర్తిస్థాయిలో తొలగించకపోవడంతో సమస్య మళ్లీ మొదటికొస్తోందని చెబుతున్నారు.

ఎన్నికల సమయంలో ప్రజల సమస్యలపై స్పందిస్తామని చెప్పిన నాయకులు ఇప్పుడు తమ ప్రాంతం వైపు కన్నెత్తి చూడటం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

ప్రజారోగ్యం కంటే నిర్లక్ష్యమే పెద్దదా ?

మురుగునీటి సమస్యను చిన్న సమస్యగా చూడకుండా ప్రజారోగ్యానికి సంబంధించిన అత్యవసర సమస్యగా గుర్తించాలని స్థానికులు కోరుతున్నారు. మురుగు కాలువలను పూర్తిగా శుభ్రం చేయడంతో పాటు నీరు నిల్వ ఉండకుండా శాశ్వత డ్రైనేజీ పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు.

ఇప్పటికైనా సంబంధిత ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు స్పందించకపోతే స్థానికులందరితో కలిసి మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరిస్తున్నారు.

విచ్చలవిడిగా బెల్లం విక్రయాలు.. ఆబ్కారీ అధికారుల పర్యవేక్షణ ఏదీ?

కడ్తాల్ మండలంలో బెల్లం అమ్మకాలపై నియంత్రణ కరువు -- దుకాణాల్లో తనిఖీలు ఎక్కడ?

కడ్తాల్ మండల పరిధిలో బెల్లం విక్రయాలు విచ్చలవిడిగా సాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బెల్లం విక్రయాలపై నిఘా పెట్టాల్సిన ఆబ్కారీ శాఖ అధికారులు కేవలం హైవే టోల్‌గేట్ వద్ద వాహనాల తనిఖీలకే పరిమితమవుతున్నారా? మండలంలోని కిరాణా దుకాణాలు, ఇతర విక్రయ కేంద్రాల్లో తనిఖీలు ఎందుకు నిర్వహించడం లేదనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

ప్రత్యేకించి బెల్లం, పటిక నిల్వలు, విక్రయాలపై నిబంధనల ప్రకారం పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు దుకాణాల స్థాయిలో తనిఖీలు చేపడుతున్నారా లేదా అన్నది స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది.

హైవే టోల్‌గేట్ వద్ద తనిఖీలు నిర్వహించడం మాత్రమే సరిపోదని, మండలంలోని గ్రామాలు, ప్రధాన కూడళ్లు, దుకాణాల్లోనూ ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.

అక్రమ విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలపై

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శనివారం నవంబర్ 21, 2026

వ్యాపారాలను పక్కనపెట్టి గ్రామాభివృద్ధికే పూర్తి సమయం కేటాయిస్తా!

- 24 గంటల తాగునీరు.. అసంపూర్తి సంత మార్కెట్ పూర్తి.. ఆరు నెలల్లో కోతుల సమస్యకు పరిష్కారం చేస్తా
- మహిళల ఆత్మగౌరవం కోసం గ్రామం నడి బొడ్డున సులభ్ కాంప్లెక్స్ నిర్మాణం: బత్తుల శ్రీలక్ష్మి సత్తిబాబు





గోకవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీమతి బత్తుల శ్రీలక్ష్మి సత్తిబాబు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో సర్పంచిగా పనిచేసిన అనుభవంతో పాటు మారుతున్న కాలానికి అనుగుణంగా గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతానని తెలిపారు.

గ్రామాభివృద్ధే లక్ష్యం.. వ్యాపారాలకు స్వస్తి!

సర్పంచిగా బాధ్యతలు చేపడితే తన వ్యాపారాలను పూర్తిగా పక్కనపెట్టి గ్రామాభివృద్ధిపైనే సంపూర్ణ దృష్టి కేంద్రీకరిస్తానని స్పష్టం చేశారు. ప్రజలకు 24 గంటల పాటు తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటానని, గ్రామంలో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు.

సంత మార్కెట్ పూర్తి.. కోతుల సమస్యకు చెక్!

గతంలో ప్రారంభమై అసంపూర్తిగా మిగిలిపోయిన సంత మార్కెట్ నిర్మాణాన్ని ఏడాది లోపు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో ప్రజలకు, ముఖ్యంగా చిన్నపిల్లలకు, వృద్ధులకు ఇబ్బందులు కలిగిస్తున్న కోతుల సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ఆరు నెలల్లో పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

మహిళల ఆత్మగౌరవానికి పెద్దపీట.. గ్రామం మధ్యలో సులభ్ కాంప్లెక్స్!

గోకవరం గ్రామం ఏజెన్సీ ప్రాంతానికి ముఖద్వారంగా ఉండటంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రతిరోజూ వందలాది మంది మహిళలు షాపింగ్‌తో పాటు వివిధ అవసరాల నిమిత్తం గ్రామానికి వస్తుంటారని తెలిపారు. అయితే వారికి అవసరమైన మరుగుదొడ్ల సదుపాయం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల ఆత్మగౌరవం, గౌరవప్రదమైన జీవనానికి ప్రాధాన్యతనిస్తూ గ్రామం నడిబొడ్డున అనువైన స్థలాన్ని గుర్తించి సులభ్ కాంప్లెక్స్ నిర్మించడం తన తొలి ప్రాధాన్యతగా పేర్కొన్నారు.

ప్రజల అభిమానమే నా బలం.. ధన ప్రవాహంతో పోటీ కాదు !

ఎన్నికల్లో తనతో పోటీ పడుతున్న అభ్యర్థుల మాదిరిగా ధన ప్రవాహాన్ని సృష్టించే ఆర్థిక స్థోమత తనకు లేకపోవచ్చని, అయితే ప్రజల అభిమానమే తనకు నిజమైన రక్షణ అని అన్నారు. గ్రామ ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఒక్క ఫోన్ కాల్‌తో అందుబాటులో ఉంటానని, అందరినీ కలుపుకొని కుటుంబ సభ్యురాలిగా గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని బత్తుల శ్రీలక్ష్మి సత్తిబాబు వెల్లడించారు.

పార్టీ శ్రేణులన్నీ ఏకతాటిపై.. సత్తిబాబు గెలుపునకు సమష్టి కృషి: కర్రి సూరారెడ్డి

ఈ సందర్భంగా సీనియర్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్రి సూరారెడ్డి మాట్లాడుతూ గోకవరం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పార్టీ శ్రేణులన్నీ ఏకతాటిపై నిలిచి బత్తుల శ్రీలక్ష్మి సత్తిబాబుకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాయని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు వ్యక్తిగత విభేదాలకు తావులేకుండా సమష్టిగా పనిచేస్తూ క్షేత్రస్థాయిలో ప్రజలను కలుస్తున్నారని పేర్కొన్నారు.

బత్తుల శ్రీలక్ష్మి సత్తిబాబు గెలుపు కోసం ప్రతి కార్యకర్త ఒక బాధ్యతగా భావించి పనిచేస్తున్నారని, గ్రామంలోని ప్రతి వార్డులో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ ఎన్నికల ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. ప్రజల సమస్యలపై అవగాహన కలిగి, గతంలో సర్పంచిగా పనిచేసిన అనుభవం ఉన్న అభ్యర్థిగా ఆమె గ్రామాభివృద్ధికి సంబంధించిన అంశాలను ప్రజల ముందుంచుతున్నారని తెలిపారు. పార్టీ నాయకత్వం, కార్యకర్తల సమష్టి కృషితో ఎన్నికల బరిలో తమ అభ్యర్థి తరపున విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నామని కర్రి సూరారెడ్డి వెల్లడించారు.

ఈ విలేకరుల సమావేశంలో సీనియర్ వైసీపీ నాయకులు కర్రి సూరారెడ్డి, సుంకర రమణ, అక్షింతల రాజా, టౌన్ కన్వీనర్ బాడితబోయిన చిన్నా, సుంకర వీరబాబు, ఇజ్జిన కిరణ్ కుమార్, షేక్ వల్లి, బొర్రా శేఖర్, కోసిన అరుణ్, నండూరి బుజ్జి, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

చిన్న వెంకన్న నిత్యాన్నదానానికి రూ.2 లక్షల విరాళం



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఇద్దరు భక్తులు ద్వారా రూ.2,00,116 విరాళంగా అందజేశారు. భీమడోలు మండలం పొనసానిపల్లికి చెందిన ఉదయగిరి సురేష్ కుటుంబ సభ్యులు రూ.1,00,116 పేరం పేటకు చెందిన పి రవితేజ కుటుంబ సభ్యులు రూ.1,00,000 ను శుక్రవారం ఆలయ కార్యాలయంలో అందజేశారు. సూపర్నెంట్ జి .సుబ్రమణ్యం దాతలను ప్రత్యేకంగా అభినందించి స్వామివారి ప్రసాదాలు, పథక పత్రాలను అందజేశారు.

జిల్లా పరిషత్ చైర్మన్ గా రామకృష్ణంరాజు, ఉప చైర్మన్ గా నాగేశ్వరరావు ఎన్నిక

అట్టహాసంగా జిల్లా పరిషత్ సభ్యుల ప్రమాణ స్వీకారం సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే అంజిబాబు





పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ గా ఇందుకూరి రామకృష్ణంరాజు, ఉప చైర్మన్ గా సిరగాని నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా పరిషత్ ఎన్నికల అనంతరం నూతనంగా ఎన్నికైన సభ్యులు శుక్రవారం భీమవరంలోని జిల్లా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం చేశారు. జిల్లా పరిషత్ సభ్యులందరితో ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి, ఇంచార్జి జిల్లా కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ ప్రమాణ స్వీకారం చేయించారు. సభ్యులు తమ బాధ్యతలను నిబద్ధతతో ప్రజాసేవే లక్ష్యంగా నిర్వహిస్తామని ప్రమాణం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన సభ్యులను భీమవరం ఎమ్మెల్యే, రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అభినందించి సత్కరించారు.

డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం కి 23 ఫిర్యాదులు వచ్చాయి : డిఎం సుచరిత మార్గరెట్



20.11.2026 శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి 12గం.ల వరకు జరిగిన డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం కి 23 ఫిర్యాదులు వచ్చాయని పల్నాడు జిల్లా మాచర్ల ఆర్టీసీ డిపో మేనేజర్ సుచరిత మార్గరెట్ తెలియజేశారు. వాటిలో.. మాచర్ల పట్టణంలోని చెన్నకేశవ నగర కాలనీ నందు రిక్వెస్ట్ స్టాఫ్ కావాలని 02, అడిగొప్పల నుండి 01, నెహ్రూ నగర్ 01, పట్లవీడు కి మరో బస్ వేయాలని 01, గుంటూరు నాన్ స్టాఫ్ ఎక్స్ప్రెస్ బస్ లను కంభంపాడు వద్ద రిక్వెస్ట్ స్టాఫ్ కొరకు 3, మాచర్ల నుండి కర్నూలు ఎక్స్ప్రెస్ బస్ కొరకు 10, మాచర్ల నుండి కనిగిరి కి బస్ ఏర్పాటు చేయాలని 01 ఫిర్యాదులు వచ్చాయని డిపో మేనేజర్ సుచరిత మార్గరెట్ తెలియజేశారు. వీటిని పై అధికారులకు పంపి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని డిపో మేనేజర్ సుచరిత మార్గరెట్ తెలిపారు.

జడ్పీటీసీ యనమల మదన్మోహన్ శుభాకాంక్షలు తెలియజేసిన , మాజీ ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 20





జడ్పిటిసి గా ఎన్నికైన యనమల మదన్మోహన్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎంపీపీ మధ్యలో సుదర్శన్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు లక్కిరెడ్డిపల్లి మండలం నుండి తెలుగుదేశం పార్టీ జడ్పిటిసిగా ఏకగ్రీవంగా ఎన్నికై అన్నమయ్య జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం యనమల మదనమోహన్ కి పూల మాలలు వేసి, దుశ్యాలువతో ఘనంగా సత్కరించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన లక్కిరెడ్డిపల్లి మండలం సర్పంచులు, ఎంపీటీసీలు, టిడిపి నాయకులు, జనసేన నాయకులు,బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

కైకలూరు 12వ వార్డు సభ్యురాలిగా షేక్ షాహీన్ ఏకగ్రీవం ఎన్నిక





ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం నవంబర్ 20:కైకలూరు మండలం కైకలూరు లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా హామీల కమిటీ చైర్మన్, శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ , నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కొత్త నాగేంద్ర కుమార్(నాగబాబు) సారధ్యంలో 2 వ సార్వత్రిక ఎన్నికలు కైకలూరు గ్రామపంచాయతీ 12 వ వార్డు సభ్యురాలుగా తెలుగుదేశం పార్టీ – జనసేన పార్టీ – భారతీయ జనతా పార్టీ బలపరిచిన కూటమి అభ్యనిర్థి గా " షేక్ షాహీన " ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశం పార్టీ క్లస్టర్ -5 కన్వీనర్ పోలవరపు లక్ష్మీరాణి, రాష్ట్ర తెలుగుయువత నాయకులు పూల రామచంద్రరావు(రాజీ), జిల్లా టిడిపి వాణిజ్య విభాగం నాయకులు కోట కోటిలింగం బాబు (కె.కె.బాబు),తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,జనసేన పార్టీ నాయకులు మంగినేని రామకృష్ణ, పట్టణ టిడిపి అధ్యక్షులు పడమట వాసు, ప్రధాన కార్యదర్శి రసూల్ ఖాన్, కైకలూరు వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ మాజీ డైరెక్టర్ సయ్యద్ భాషిద్,మండల టిడిపి ఉపాధ్యక్షులు యమ్.డి.జహీర్,ఏగిరెడ్డి సురేష్,మరిపి నాగేశ్వరరావు,దైతగుంజ రామస్వామి,సయ్యద్ బషీర్,వేములపల్లి కారుణ్య,బిజేపి నాయకులు బొల్లా శ్యామలరాజు,హబీబ్ పాషా,బుర్ర సత్యనారాయణ,జంపన కొండరాజు తదితరులు పాల్గొన్నారు.

బాలలకు అండగా నిలుద్దాం.. హక్కులు కాపాడుదాం



ఏలూరు మండలం మోతేవారి తోట, లంకపేట ఏరియాల్లో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ (క్రాఫ్) ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు.సుబ్బమ్మ దేవి మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం.కుటుంబరావు మాట్లాడుతూ... ఐక్యరాజ్యసమితి 1989 నవంబర్ 20న ప్రపంచంలోని అన్ని దేశాలకు ప్రత్యేక బాలల హక్కుల ఒడంబడిక ద్వారా బాలలకు హక్కులు పొందుపరిచిందన్నారు. నేటి సమాజంలో బాలలందరికీ జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, భాగస్వామ్యపు హక్కు, అభివృద్ధి చెందే హక్కులు అందించాలని పిలుపునిచ్చారు. బాల కార్మిక వ్యవస్థను అంతం చేయాలని, లింగ సమానత్వం సాధించి బాలికల సాధికారతను పెంపొందించాలని, బాలలపై జరుగుతున్న వేధింపులు, దోపిడీ, వివక్షత గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఏఎన్ఎం కే.దుర్గ మాట్లాడుతూ...బాలలందరూ చైల్డ్ హెల్ప్ లైన్ సేవలు వినియోగించుకోవాలని, చైల్డ్ హెల్ప్ లైన్ అనేది బాలల కోసం ప్రత్యేకంగా 24 గంటలు పనిచేసే వ్యవస్థని, ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసినా, బాలలు భిక్షాటన చేస్తూ, బాల కార్మికులుగా ఉన్నా, లేదా వేధింపులను ఎదుర్కొంటున్న బాలలను గురించి 1098కి సమాచారం ఇవ్వవచ్చని చెప్పారు. బాలలందరూ సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కలిగి ఉండాలని, సోషల్ మీడియాలో అనవసర విషయాలు షేర్ చేయవద్దని సూచించారు. అదేవిధంగా ఉమెన్ హెల్ప్ లైన్ నంబర్ 181, ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టం 112, పోలీస్ హెల్ప్ లైన్ నంబర్ 100, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930 వంటి అత్యవసర సహాయ నంబర్ల గురించి ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలన్నారు.కార్యక్రమంలో క్రాఫ్ జిల్లా కోఆర్డినేటర్ ఎస్.రవిబాబు, అంగన్వాడీ టీచర్లు సిహెచ్.విజయ, వి.రాణి, ఆశా వర్కర్ బి.చిట్టెమ్మ, బాలబాలికలు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు : డాక్టర్ గుర్రం రాజశేఖర్ రెడ్డి





గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని శ్రీకృష్ణ జనరల్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ గుర్రం రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జరిగిన 59వ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభకు రాజశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మాచర్ల శాఖ గ్రంథాలయం ఇంచార్జ్ అధికారిణి మాచర్ల మెర్సీ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. సమగ్ర సమాచారం అందించేవి పుస్తకాలని, గ్రంథాలయాల్లోని పుస్తకాలు చదివి ఎంతో మంది గొప్ప విజయాలు సాధించారన్నారు . పుస్తకాలు మనిషికి నిజమైన నేస్తాలని, పఠనం ద్వారా జ్ఞానం, విజ్ఞానం, వ్యక్తిత్వం, వికాసం పెరుగుతాయన్నారు. మాతృభాష పై అభిమానం పెంపొందించుకోవాలని విద్యార్థినీ, విద్యార్థులకు సూచించారు. ఈ నెల 14 నుండి 20 వ తేదీ వరకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు గుర్రం రాజశేఖర్ రెడ్డి మెమెంటోలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్ఎం స్వరూప, అధ్యాపకులు కేళం ఆదినారాయణ, శ్రీనివాసరావు, వాసవి క్లబ్ రీజియన్ ఓరుగంటి చెన్నకేశవరావు,గెల్లిపోగు మోహనరావు, లయన్స్ క్లబ్ ఫాస్ట్ రీజియన్ ఛైర్మన్ కొమర నాగేశ్వరావు , లయన్స్ క్లబ్ సభ్యులు బచ్చు వెంకట సుబ్బారావు, ఎలక్ట్రికల్ శివ, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న తెప్పోత్సవం



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి దివ్యక్షేత్రంలో శ్రీవారి తెప్పోత్సవ ఏర్పాట్లు పూర్తయ్యాయి. క్షీరాబ్ధి ద్వాదశి పురస్కరించుకుని నేడు శనివారం రాత్రి నృసింహ సాగరం పుష్కరిణిలో ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు.పుష్కరిణి పరిసరాలు, గట్టు, ముందున్న రహదారిపై విద్యుద్దీపాలంకరణలు, తోరణాలు కనువిందు చేస్తున్నాయి. దీపకాంతుల మధ్య సాగరంలోని మండపం దేదీప్యమానంగా వెలుగొందుతుండగా, భారీ విద్యుత్ కటౌట్, దసరా మండపం, వృక్షాలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. రాత్రి 8 గంటలకు ఉత్సవం ప్రారంభమవుతుందని ఆలయ ఈవో వి. త్రినాథరావు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో ఈ వేడుకను వీక్షించేందుకు తరలిరావాలని ఆయన కోరారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శనివారం నవంబర్ 21, 2026

'అన్ఎక్స్‌పెక్టెడ్ -- సఫేద్ సచ్' (ఖచీజుశూజుజుజుణ -- ూూఖీజుణ ూూజుస)తో 'గరుడవేగ' అంజి బాలీవుడ్ అరంగేట్రం.. డెహ్రాడూన్ ఐఎస్‌బిటి (Xూదీ) వద్ద జరిగిన అత్యాచార ఘటన స్ఫూర్తితో రూపొందుతున్న చిత్రం ఫస్ట్ లుక్ రిలీజ్

జన తెలంగాణ సినిమా

మహిళలపై జరుగుతున్న నేరాల వంటి సున్నితమైన అంశాన్ని ప్రధానాంశంగా తీసుకుని, మహిళా భద్రత, సమర్థవంతమైన పోలీసు దర్యాప్తు నేపథ్యంలో 'అన్ఎక్స్‌పెక్టెడ్ -- సఫేద్ సచ్' చిత్రం ఉంటుంది. నిజ జీవిత ఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న బహుభాషా క్రైమ్ థ్రిల్లర్ సినిమా 'యశ్ వీరా ఫిల్మ్స్' సమర్పిస్తుండగా, ప్యారేలాల్ గుండెచా (సోజాత్ రోడ్ వాలా) నిర్మిస్తున్నారు.

టాలీవుడ్‌లో ప్రముఖ సినిమాటోగ్రాఫర్ 'గరుడవేగ' అంజి ఈ చిత్రానికి దర్శకత్వం వహించడంతో పాటు సినిమాటోగ్రఫీ బాధ్యతలను కూడా నిర్వహిస్తున్నారు. ఈ మూవీలో పృథ్వీ రాజ్, తంబి రామయ్య, సంజయ్ సింగ్, గంజా కరుప్పు ఇతర కీలక పాత్రల్లో కనిపిస్తారు. 'మర్డర్ 2', 'భాగ్ జానీ', 'ధర్మ సంకట్ మే' వంటి చిత్రాల్లో తనదైన నటనతో మెప్పించిన ప్రశాంత్ నారాయణన్ ఇందులో ఒక ముఖ్యమైన పాత్రను పోషిస్తున్నారు.

ఈ సినిమా ఫస్ట్-లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. తలపాగా, దట్టమైన గడ్డంతో సిక్కు పోలీస్ అధికారి అవతారంలో సంజయ్ కపూర్ కనిపిస్తుండగా, ప్రశాంత్ నారాయణన్ గంభీరమైన చూపులతో ఇంటెన్స్ లుక్‌లో కనిపిస్తున్నారు. ఎస్తేర్ అనిల్ సాంప్రదాయ ఎర్రటి తలపాగా ధరించి, పోస్టర్‌కు ఒక భావోద్వేగ కోణాన్ని జోడిస్తున్నారు.



డెహ్రాడూన్ ఇంటర్-స్టేట్ బస్ టెర్మినల్ (Xూదీ)కి సంబంధించిన ఒక కేసును దర్యాప్తు చేసే ఇన్వెస్టిగేటివ్ ఆఫీసర్ ఎస్ఎస్పి భరత్ సింగ్ పాత్రలో సంజయ్ కపూర్ నటించారు. ఇంట్లో పెట్టిన ఒక ప్రేమలేఖ కారణంగా జరిగిన అపార్థంతో ఒక టీనేజ్ అమ్మాయి అదృశ్యం కావడమే ఈ సినిమా కథాంశం. ఆమె డెహ్రాడూన్ Xూదీ నుండి రాత్రి బస్సు ఎక్కి అదృశ్యమవ్వడంతో ఈ సంఘటన కలవరపరిచే మలుపు తీసుకుంటుంది. పాడుబడిన బస్సును కనుగొనడం, ఆ తర్వాత ఆమె అపస్మారక స్థితిలో ప్రభుత్వ ఆసుపత్రిలో చేరడంతో పోలీసు దర్యాప్తు మొదలవుతుంది. సమాధానం దొరకని అనేక ప్రశ్నలే ఈ కథకు ప్రధానాంశంగా మారతాయి. ఒక దర్యాప్తులోని సంక్లిష్టతలను, ఒక సున్నితమైన కేసు వెనుక ఉన్న నిజాన్ని వెలికితీయడంలో చట్టాన్ని అమలుచేసే సంస్థలు ఎదుర్కొనే సవాళ్లను ఈ చిత్రం అన్వేషిస్తుంది. కేవలం ఒక క్రైమ్ థ్రిల్లర్‌ను ప్రదర్శించడమే కాకుండా, మహిళల భద్రతను నిర్ధారించడం, మానవ గౌరవాన్ని కాపాడటం పట్ల ఉన్న విస్తృత సామాజిక బాధ్యతను ఈ కథనం హైలైట్ చేయడానికి ప్రయత్నిస్తుంది.

సంజయ్ కపూర్ మాట్లాడుతూ .. "అన్ఎక్స్‌పెక్టెడ్ -- సఫేద్ సచ్'లో దర్యాప్తు చేసే పోలీస్ అధికారి పాత్ర పోషించడం గొప్ప అనుభవంగా భావిస్తున్నాను. మహిళల భద్రతకు సంబంధించిన సంఘటనలు కేవలం వార్తా శీర్షికలు మాత్రమే కావు, అవి సమాజంగా మనందరి సామూహిక బాధ్యతను గుర్తు చేస్తాయి. నా పాత్ర ద్వారా, సమగ్ర దర్యాప్తు, సత్యాన్వేషణ ప్రాముఖ్యతను తెలియజేయాలని ఆశిస్తున్నాము. ఇలాంటి సమస్యలను ప్రజల చర్చలోకి తీసుకురావడంలో సినిమా ఒక ముఖ్యమైన పాత్ర పోషించగలదని నేను నమ్ముతున్నాను' అని అన్నారు.

ప్రశాంత్ నారాయణన్ మాట్లాడుతూ .."అన్ఎక్స్‌పెక్టెడ్ -- సఫేద్ సచ్' సున్నితమైన, సామాజికంగా అంశాన్ని చర్చిస్తుంది. నిజ సంఘటనల నుండి ప్రేరణ పొందిన కథలు ఒక నిర్దిష్ట బాధ్యతను కలిగి ఉంటాయి. నటులుగా అటువంటి కథనాలను నిజాయితీగా, దృఢ విశ్వాసంతో సంప్రదించడం ఎంతో ముఖ్యం. ఈ సినిమాలోని ఆసక్తికరమైన కథాంశం, అది అందించాలనుకుంటున్న గొప్ప సందేశం నన్ను ఆకర్షించాయి. ప్రేక్షకులు ఈ సినిమాతో, అది లేవనెత్తే ప్రశ్నలతో మమేకమవుతారని నేను ఆశిస్తున్నాను' అని అన్నారు

నిర్మాత ప్యారేలాల్ గుండేచా (సోజత్ రోడ్ వాలా) మాట్లాడుతూ .. "ఒక నిర్మాతగా, వినోదాన్ని అందించడంతో పాటు ముఖ్యమైన సామాజిక సమస్యలను వెలుగులోకి తీసుకురాగల శక్తి సినిమాకు ఉందని నేను నమ్ముతాను. 'అన్ఎక్స్‌పెక్టెడ్ -- సఫేద్ సచ్' చిత్రంతో నిజ సంఘటనల నుండి ప్రేరణ పొందిన ఒక ఆసక్తికరమైన కథను అందించడంతో పాటు, మహిళల భద్రత, న్యాయం, బాధ్యతాయుతమైన పోలీసింగ్ ప్రాముఖ్యతను హైలైట్ చేయాలన్నది మా ఉద్దేశం. దేశవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను ఆకట్టుకునే చిత్రాన్ని రూపొందించడానికి మేము ప్రతిభావంతులైన నటీనటులను, సాంకేతిక బృందాన్ని ఒకచోట చేర్చాము. ఈ చిత్రం ఒక శక్తివంతమైన సినిమాటిక్ అనుభూతిని అందిస్తూనే, అర్థవంతమైన సంభాషణలను ప్రోత్సహిస్తుందని నేను ఆశిస్తున్నాను' అని అన్నారు.

దర్శకుడు, సినిమాటోగ్రాఫర్ 'గరుడవేగ' అంజి మాట్లాడుతూ .. "అన్ఎక్స్‌పెక్టెడ్ -- సఫేద్ సచ్' సంప్రదాయ క్రైమ్-థ్రిల్లర్ కథనానికి అతీతంగా ఉంటుంది. నిజ సంఘటనల నుండి ప్రేరణ పొందిన ఈ చిత్రం, మహిళల భద్రత, ప్రజా బాధ్యత , జీవితాలను మార్చగల పరిస్థితుల పరిణామాలను అర్థం చేసుకోవడం ప్రాముఖ్యతపై సంభాషణలను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకుంది. విస్తృత దృష్టికి అర్హమైన ఒక అంశాన్ని ప్రస్తావిస్తూ, ఆకట్టుకునే సినిమాటిక్ అనుభూతిని అందించాలన్నది మా ఉద్దేశం' అని అన్నారు.

ఈ చిత్రనికి కెవిన్ రాయ్ సంగీతం అందించారు. పాన్-ఇండియా స్థాయిలో ఆదరణ పొందేలా, 'అన్ఎక్స్‌పెక్టెడ్ -- సఫేద్ సచ్' హిందీ, తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం, గర్వాలీ, గుజరాతీ, పంజాబీ, భోజ్‌పురి వంటి తొమ్మిది భాషల్లో రూపొందుతోంది.

సంజయ్ కపూర్, ప్రశాంత్ నారాయణన్, ఎస్తేర్ అనిల్ కలిసి నటిస్తున్న ఈ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్, ఆసక్తికరమైన క్రైమ్ కథనాన్ని సామాజిక ప్రాముఖ్యత ఉన్న అంశంతో మేళవించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ చిత్రం 2027లో థియేటర్లలో విడుదల కానుంది.

'ఆకాశంలో ఒక తార' కు మేము ఊహించిన దానికంటే 10 రెట్లు అద్భుతం

జన తెలంగాణ సినిమా

ఆకాశంలో ఒక తార' కు మేము ఊహించిన దానికంటే 10 రెట్లు అద్భుతమైన రెస్పాన్స్ రావడం ఎంతో సర్‌ప్రైజ్ చేసింది. మంచి సినిమా తీస్తే ప్రేక్షకులు ఎంత గొప్పగా ఆదరిస్తారో మరోసారి రుజువైంది. ఇంత పెద్ద విజయాన్ని అందించిన ప్రేక్షకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు: ప్రెస్ మీట్‌లో నిర్మాత అల్లు అరవింద్

వెర్సటైల్ స్టార్ దుల్కర్ సల్మాన్ లేటెస్ట్ బ్లాక్‌బస్టర్ 'ఆకాశంలో ఒక తార'. పవన్ సాధినేని దర్శకత్వంలో గీతా ఆర్ట్స్, స్వప్న సినిమా, లైట్‌బాక్స్ మీడియా బ్యానర్లపై సందీప్ గున్నం, రమ్య గున్నం ఈ చిత్రాన్ని నిర్మించారు. సాత్విక వీరవల్లి కథానాయిక. శ్రుతి హాసన్, రుహాని శర్మ కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమా ప్రీమియర్స్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. నవంబర్ 20న వరల్డ్ వైడ్‌గా రిలీజ్ అయిన ఈ చిత్రం ట్రెమండస్ రెస్పాన్స్‌తో ప్రేక్షకులు, విమర్శకుల ప్రశంసలు అందుకుంటూ సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సక్సెస్ ప్రెస్ మీట్ నిర్వహించారు.

ప్రెస్ మీట్‌లో నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ.. 'ఆకాశంలో ఒక తార' సినిమా ప్రీమియర్స్ నిన్న రాత్రి జరిగాయి. రాత్రి పది గంటల నుంచి నా ఫోన్ మోగుతూనే ఉంది. పత్రికాధిపతులు కూడా ఫోన్ చేసి చాలా గొప్ప సినిమా తీశారని మెచ్చుకున్నారు. కొంతమంది ఎమోషనల్‌గా ఫోన్ చేశారు. ఇంత అద్భుతమైన రెస్పాన్స్ ఇచ్చిన



ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. కృతజ్ఞతలతో పాటు, ఇన్నేళ్ల నా ఫిలిం మేకింగ్ జర్నీలో నన్ను ఆశ్చర్యపరిచిన ఒక విషయాన్ని చెప్పాలి. ఈ సినిమా తీస్తున్నప్పుడు మంచి సినిమా తీస్తున్నామని అనుకున్నాం. అది జనాల్లోకి ఎలా వెళ్తుందో మాకు తెలియదు. లేదంటే మా ప్రయత్నం మేము సిన్సియర్‌గా చేశాం. దానికి 10 రెట్లు రెస్పాన్స్ మీడియా నుంచి, ప్రేక్షకుల నుంచి వస్తుంటే ఈ రోజుకి నాకు ఒక కొత్త అనుభూతి కలిగింది. ఒక మంచి సిని

'రామాయణ' దైవదూషణ సినిమా.. ప్రభుత్వం దర్యాప్తు చేయాలి: నటుడు నితీశ్

ఇంటర్నెట్ డెస్క్: భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన 'రామాయణ' ప్రపంచవ్యాప్తంగా వసూళ్ల వర్షం కురిపిస్తున్న సంగతి తెలిసిందే. ప్రధాన పాత్రధారులు రణ్‌బీర్ కపూర్, యశ్, సాయిపల్లవిల నటనకు మంచి ప్రశంసలు వస్తున్నాయి. అయితే కొందరు బాలీవుడ్ సీనియర్ నటులు మాత్రం ఈ సినిమాలో రాముడి కన్నా, రావణుడి పాత్రకు ప్రాధాన్యమిచ్చారంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. రామాయణంలోని మూలకథకు దూరంగా ఈ సినిమాను తెరకెక్కించారంటూ ఇప్పటికే ఆగ్రహం వ్యక్తం చేసిన నటుడు, మాజీ ఎంపీ నితీశ్ భరద్వాజ్ (చీఱ్ఱంష్ట్ర దీష్ట్రుఖీఖుఖుయి), మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేయడం గమనార్హం.



ఈ చిత్రంలో రావణుడిని హీరోగా చూపిస్తూ, రాముడిని మాత్రం ఓ సాధారణ మానవుడిలా చిత్రీకరించారని ఆయన పేర్కొన్నారు. ఇది దైవదూషణతో సమానమని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బి.ఆర్.చోప్రా తెరకెక్కించిన 'మహాభారత్'లో కృష్ణుడిగా తనదైన నటనతో గుర్తుండిపోయారు నితీశ్. ఆయన ఓ ఇంటర్వ్యూలో 'రామాయణ' గురించి మాట్లాడుతూ, దాన్ని దురుద్దేశంతో రూపొందించిన ఓ ఎజెండా చిత్రంగా అభివర్ణించారు. ఈ సినిమా ఫండింగ్ వ్యవహారాలపై విచారణ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆయన రాముడే కాదు..

"రాముడిని ఈ సినిమాలో ఓ సాధారణ, అత్యల్పమైన మనిషిగా, ఎలాంటి భావాలూ వ్యక్తం చేయలేని నిస్తేజమైన ముఖంతో చూపించారు. కానీ రాముడంటే అది కాదు. రాముడంటే మర్యాద పురుషోత్తముడు. అయోధ్యను వదిలి వెళ్తున్నప్పుడు రాముడు కన్నీళ్లు పెట్టుకున్నట్లు చూపించడం కూడా సరికాదు. ఇక్ష్వాకు వంశం పాటించిన గౌరవం, ధర్మబద్ధమైన విలువలను ఇది ప్రతిబింబించడం లేదు. మరోవైపు, రావణుడిలోని ప్రతికూల లక్షణాలను అసలు చూపించలేదు. ఈ సినిమాలో రావణుడు మార్క్సిస్ట్ కమ్యూనిస్ట్ నాయకుడిలా కనిపిస్తున్నాడు. రావణుడి పతనానికి కారణం అతడిలోని ప్రతికూల లక్షణాలే. అతడి పాత్రను అర్థం చేసుకోవాలంటే, తనలోని చెడును కూడా చూపించాలి" అని నితీశ్ పేర్కొన్నారు.

రావణుడిని న్యాయబద్ధంగా పాలించే రాజుగా చూపించారని, దీనివల్ల పుస్తకాలు చదివే అలవాటు లేని నేటి తరం యువత రావణుడు మంచోడేనని భావించే ప్రమాదముందని ఆయన అన్నారు. రావణుడు నిజంగా మంచోడైతే, తనను సంహరించడానికి విష్ణువు రాముడి అవతారం ఎత్తాల్సిన అవసరం ఎందుకొచ్చిందన్నారు. భారతీయ సంస్కృతిని, నాగరికతను ధ్వంసం చేసే లక్ష్యంతో ఈ సినిమాను విదేశీ నిధులతో తెరకెక్కించి ఉండొచ్చని, దీనిపై ప్రభుత్వం దర్యాప్తు చేయకుండా ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు.

'మాతృభూమి : మే వార్ రెస్ట్ ఇన్ పీస్' ప్రమోషన్స్‌లో భాగంగా హైదరాబాద్‌కు సల్మాన్ ఖాన్, చిత్రాంగద సింగ్.. ట్రైలర్, సంగీతంకి బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ దక్కడంతో పెరిగిన క్రేజ్

జన తెలంగాణ సినిమా

సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్, చిత్రాంగద సింగ్ కాంబోలో రానున్న నూతన చిత్రం 'మాతృభూమి : మే వార్ రెస్ట్ ఇన్ పీస్' . ఇప్పటి వరకు వచ్చిన కంటెంట్ ఆడియెన్స్‌ని ఆకట్టుకుంది. రీసెంట్‌గా విడుదల చేసిన ట్రైలర్‌కి బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ వచ్చింది. కేవలం 9 రోజుల్లోనే ట్రైలర్ 9 కోట్ల వీక్షణలు దాటి అందరినీ ఆశ్చర్యపరిచింది. ట్రైలర్‌కి బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ రావడంతో సల్మాన్ ఖాన్, చిత్రాంగద హైదరాబాద్‌కి వచ్చి ఇక్కడి మీడియాతో తమ సక్సెస్‌ను పంచుకున్నారు.

'మాతృభూమి: మే వార్ రెస్ట్ ఇన్ పీస్' మొదటి టీజర్, ట్రైలర్ విడుదలైనప్పటి నుండి ఈ చిత్రంపై మరిన్ని అంచనాలు ఏర్పడ్డాయి. సినిమాపై మరింత హైప్ క్రియేట్ చేసే క్రమంలో ప్రమోషన్స్ అంటూ సల్మాన్ ఖాన్, చిత్రాంగద సింగ్ హైదరాబాద్‌కి విచ్చేశారు. ఈ వార్-డ్రామా ప్రమోషన్స్‌లో భాగంగా ఈరోజు హైదరాబాద్‌లో ఒక ప్రత్యేక విలేకరుల సమావేశానికి హాజరయ్యారు. వీరిద్దరూ స్థానిక మీడియాతో సినిమా గురించి మాట్లాడటంతో ఈ కార్యక్రమంలో భారీ సందడి నెలకొంది.



ఈ కార్యక్రమంలో సల్మాన్ ఖాన్, చిత్రాంగద తమ తమ పాత్రల గురించి, కథకు ప్రాణం పోయడానికి మానసిక శ్రమ గురించి చెప్పుకొచ్చారు. షూటింగ్ సమయంలో తాము ఎదుర్కొన్న సవాళ్ల గురించి సుదీర్ఘంగా మాట్లాడారు. ఇప్పటివరకు సినిమాకు వచ్చిన అద్భుతమైన స్పందన గురించి మాట్లాడుతూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. కేవలం 9 రోజుల్లోనే 9 కోట్ల వీక్షణలు దాటి ఇంటర్నెట్‌ను కుదిపేసిన ట్రైలర్ గురించి ప్రత్యేకంగా మాట్లాడారు. అలాగే ఇప్పటికే శ్రోతల అభిమానాన్ని అందుకున్న హిట్ సౌండ్‌ట్రాక్ గురించి కూడా వారు చర్చించారు.

హైదరాబాద్‌లో సల్మాన్ సినిమాలపై ఉన్న క్రేజ్ గురించి, స్థానిక ప్రేక్షకులు ఆయన చిత్రాలను ఎప్పుడూ ఒక పండుగలా ఎలా జరుపుకుంటారో వారు మాట్లాడారు. సల్మాన్, చిత్రాంగద మీడియాతో ఆప్యాయంగా మమేకమై, ఈ సమావేశాన్ని ఉల్లాసంగా, సరదాగా మార్చారు. రోజురోజుకూ బజ్ మరింత బలపడుతుండటంతో 'మాతృభూమి: మే వార్ రెస్ట్ ఇన్ పీస్' ఈ ఏడాది అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న థియేట్రికల్ అనుభవాలలో ఒకటిగా మారింది.

సల్మాన్ ఖాన్ ఫిల్మ్స్ బ్యానర్‌పై అపూర్వ లఖియా దర్శకత్వంలో తెరకెక్కించిన 'మాతృభూమి: మే వార్ రెస్ట్ ఇన్ పీస్' చిత్రంలో సల్మాన్ ఖాన్, చిత్రాంగద సింగ్ కీలక పాత్రల్లో నటించారు.

'ఓం'లో ఎలాంటి పొలిటికల్ మెసేజ్ లేదు: దర్శకుడు

ఇంటర్నెట్ డెస్క్: కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ రాజకీయాల్లోకి వస్తారంటూ కొంతకాలంగా ప్రచారం జరుగుతోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన నటించిన 'ఓం' సినిమాపై ఆసక్తికర చర్చ నడుస్తోంది. అయితే.. ఈ చిత్రంలో ఎలాంటి రాజకీయ సందేశం లేదని దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామి (ూవీ ణఱతీవష్‌శీతీ) స్పష్టం చేశారు.



సినిమా ప్రచారంలో భాగంగా ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. 'ఓం' కేవలం స్పై థ్రిల్లర్ మాత్రమే కాదని, అండర్‌కవర్ ఎమోషనల్ డ్రామా అని తెలిపారు. ఇందులో రెండు జానర్లు కలిసుంటాయని చెప్పారు. సినిమాలో రాజకీయ సందేశం ఏమైనా ఉందా? అన్న ప్రశ్నకు.. రాజకీయ సందేశం లేకపోయినా ప్రజలకు ఒక సందేశం ఉంటుందని సమాధానమిచ్చారు. ఇక ఈ సినిమాలో ధనుష్‌తో పాటు మమ్ముట్టి, సాయి పల్లవి, శ్రీలీల కీలక పాత్రల్లో నటించారు.

మరోవైపు ధనుష్ తన అభిమాన సంఘాల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించడం, అభిమాన సంఘం పేరును మార్చడం వంటి పరిణామాలు ఆయన రాజకీయ రంగ ప్రవేశంపై ఊహాగానాలకు మరింత ఊతమిస్తున్నాయి. అయితే ధనుష్ ఇప్పటివరకు రాజకీయ ప్రవేశంపై అధికారిక ప్రకటన చేయలేదు.

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775